

# సూర్య ఉత్తరాంధ్ర

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

గురువారం 04-12-2025 పేజీలు : 21


# ఉక్కులో కన్వేయర్ బెల్ట్ మిస్టరీ..!



- స్టీల్ ప్లాంట్ ను దెబ్బతీసేందుకు అంతర్గత శక్తుల ప్రమేయం..
- వెలుగు చూస్తున్న కుట్రలు ?
- కన్వేయర్ బెల్టులు వరుసగా తెగిపోవడం మిస్టరీగా మారిన వైనం
- ప్లాంట్ ఉత్పత్తిని దెబ్బతీసే ప్రయత్నం
- ప్లాంట్ మను గడపై అనేక అనుమానాలు ?
- తెరపైకి కుట్ర కోణం ఆరోపణలు
- సీపీ శంఖబత్ర బాగ్చీ క్షుణ్ణంగా దర్యాప్తు

2వ పేజీలో

# ఏపీ రాజకీయాల్లో వంగవీటి రంగా కుమార్తె ఎంట్రీ..?

- 26న విశాఖలో భారీ బహిరంగ సభ
- వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా సభ ఏర్పాటు కు సన్నాహాలు
- విశాఖలో తన రాజకీయ ప్రవేశం కోసం ప్రకటించనున్న ఆశా కిరణ్
- అన్న వంగవీటి రాధాకృష్ణ తో ఎటువంటి విభేదాలు లేవంటూ ప్రకటన

(వార్త 2వ పేజీలో )



# ఏసీబీ వలలో అవినీతి అధికారి..



- 10 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా ఏసీబీకి చిక్కిన సర్కిల్ -3 ఏ.ఎస్.వో టీ. అధికారి
- నిందితుడు కృష్ణ పై కేసు నమోదు.. రిమాండ్ కు తరలింపు..!

గాజువాక : డిసెంబర్ 3, మేజర్‌న్యూస్: అవినీతి వద్ద ప్రజా సేవ ముద్దు అని ప్రభుత్వాలు పదేపదే చెబుతున్న అడ్డగోల సంపాదన అధికారుల తీరు మారడం లేదు.

(తరువాయి 3వ పేజీలో)

# భీమిలి సముద్ర తీరం లో సరిహద్దు వివాదం..!

- జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఇరువురు మధ్య రాజీ
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



పద్మనాభం, నవంబర్ 03, మేజర్‌న్యూస్: మరపడవలు మత్స్యకారులకు సంప్రదాయ మత్స్యకారులకు మధ్య గత కొంత కాలంగా రగులుతున్న వివాదం మళ్ళీ తెర పైకి వచ్చింది. ఈ సమస్యకు కుల సంఘం పెద్దలు పరిష్కారం చూపినా వివాదం శాశ్వత ప్రాతిపదికన సద్దుమనగలేదు.

(వార్త 2వ పేజీలో )

# ఆరిలోవ అడ్డాగా అక్రమ నిర్మాణాలు జోరు..!




- జీవీఎంసీ జోన్ 2 అధికారులు ఉన్న లేనట్లే
- అడుగడుగునా నియమ నిబంధనలకు పాతర.
- సచివాలయం సిబ్బంది కనుసన్నల్లోనే అక్రమాల జాతర
- రెసిడెన్షియల్ ప్లాన్ల తో భారీగా అక్రమ నిర్మాణాలు
- టౌన్ ప్లానింగ్ పై అవినీతి ఆరోపణలు
- టిపిఓ కనుసన్నల్లో భారీ అవినీతి దందా..!
- 12,13 వార్డుల్లో కొనసాగుతున్న అవినీతి
- దృష్టి సారించని జిల్లా యంత్రాంగం

3వ పేజీలో

# ఉక్కు లో కన్వేయర్ బెల్ట్ మిస్టరీ..!!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

విశాఖ స్టీల్ ప్లాంట్ పై భారీ కుట్ర జరుగుతుంది.ఈ కుట్ర స్టీల్ పెయింట్ మనుగడకు దెబ్బతీసే విధంగా ఉంది.కష్టపడుతున్న కార్మికుల శ్రమను పట్టించుకోకుండా వారి శ్రమను దోచుకునే విధంగా యాజమాన్యం వ్యవహరించడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికే స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేస్తామని ప్రచారం జోరుగా కొనసాగుతుంది.ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రులు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రకటనలు చేస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో మౌనం పాటిస్తుంది.ఇప్పటికే చాలామంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం జరిగింది.ఇదే కాకుండా పర్మినెంట్ ఉద్యోగులను తొలగించే ప్రక్రియ కూడా కొనసాగుతుంది.వీఆర్ఎస్ పెట్టుకోవాలని సూచించడంతో కొందరు పర్మినెంట్ ఉద్యోగులు దీనికి కూడా సిద్ధమయ్యారు.ఈ విధంగా స్టీల్ ప్లాంట్ ప్లాంట్ లో సిబ్బంది తగ్గిపోవడంతో పని భారం మరింత ఎక్కువైంది.అక్కడ పని చేస్తున్న కొద్దిపాటి సిబ్బందిపై పని భారం మరింత పెరిగింది.దీనికి తోడు ఉత్పత్తి మేరకే జీతాలు ఇస్తామంటూ యాజమాన్యం ప్రకటనలు గుప్పించడమే కాకుండా నవంబర్ నెలకి సంబంధించి జీతాలు కూడా అలాగే ఇవ్వడం జరిగింది. ఈ జీతాల విషయంలో ఇప్పటికే కార్మిక సంఘాలు భగ్గుమన్నాయి.స్టీల్ ప్లాంట్ యాజమాన్య తీరుపై మండిపడుతున్నాయి.శ్రమ దోపిడీ చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నాయి.ఇదిలా ఉండగా మరోవైపు విశాఖ ఉక్కులో కొత్త కొత్త కుట్రలు వెలుగు చూస్తున్నాయి. కీలకమైన కన్వేయర్ బెల్టులు వరుసగా తెగిపోవడం మిస్టరీగా మారింది. ప్లాంట్ ఉత్పత్తిని దెబ్బతీసే ప్రయత్నం వెనుక అంతర్గత శక్తులు ప్రమేయంపై యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఐతే, నిర్వహణ లోపాలు, నాశిరకంగా రా మెటీరియల్ సప్లయ్ మీద సీబీఐతో సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే ఆర్థిక నష్టాలతో సతమతం అవుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్లో యాజమాన్యం., కార్మిక వర్గం మధ్య ఘర్షణ వాతావరణం పెరుగుతోంది. ఉద్యోగాల కోత, ఉత్పత్తి ఆ ధారిత జీతాల చెల్లింపు విధానంపై రగిలిపోతున్న శ్రామికశక్తి సహనాన్ని పరీక్షించే చర్యలు ఎక్కువయ్యా యి. ఈ దిశగా ముఖ్యమైన విభాగాల్లో కీలకమైన కన్వేయర్ బెల్ట్ లు వరుసగా తెగిపోతున్నాయి. నవంబర్ నెలలో మూడు సార్లు ఈ ప్రమాదం చోటు చేసుకోగా, ఉత్పత్తి కుప్పకూలడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఐతే, కన్వేయర్లు దెబ్బతినడం వెనుక మానవ తప్పిదమా...?. సాంకేతిక కారణాలు వున్నాయా...? అనేది తేల్చే క్రమంలో యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్లాంట్ మనుగడపై అనేక అనుమానాలు ముసురుకుంటున్న వేళ ఈ చర్యల వెనుక 'కుట్ర కోణం' ఆరోపణలు తెరపైకి వ చ్చాయి. దీంతో ఫోరెన్సిక్, స్పెషల్ బ్రాంచ్., స్థానిక పోలీసు విభాగాలు వేరు వేరుగా విచారించడం మొదలెట్టాయి. సాంకేతికమైన ఆధారాలు లభిస్తే ఈ కేసు దర్యాప్తు కొలిక్కి వస్తుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కన్వేయర్ బెల్టులు దెబ్బతినడం వెనుక కారణాలపై యాజమాన్యం లేవనెత్తిన అనుమానాలను కార్మిక సంఘాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. కాంట్రాక్ట్ కార్మికులను తగ్గించేసి, నిర్వహణకు నిధులు ఇవ్వడం ఆపేస్తే ఏ యంత్రాలైన ఎంత కాలం పనిచేస్తాయని వాదిస్తున్నా యి. అత్యంత ధ్రుఢంగా వుండే కన్వేయర్ బెల్టులను కట్ చేయడం అసాధ్యమని, సాంకేతిక సమస్యలు ఉన్నప్పుడు కానీ ఎక్కువ కాలం వినియోగించడం వల్ల కానీ ఈ తరహా ఘటనలు జరుగుతాయని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ లో కన్వేయర్ బెల్టుల నిర్వహణ నిపుణులతో తనిఖీలు చేయించి వాస్తవాలను బహిర్గతం చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశాయి కార్మిక సంఘాలు. అప్పటి వరకు ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ సీఎండీ సక్సేనాను పక్కన పెట్టడమో లేదంటే బదిలీ చేయడమో జరగాలని డిమాండ్ చేస్తున్నాయి. ఉత్పత్తి ఆధారిత జీతాలు, కన్వేయర్ బెల్టులు ఇలా ఒక్కొక్కటిగా సంస్థకు నష్టం కలిగించే పరిణామాలు జరుగు తుండగా,నాశిరకం ఐరన్ ఓర్, కోక్ కారణంగా ప్లాంట్ నష్టాల్లోకి నెట్టివేయబడిందని వామపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. రెండు బ్లాస్ట్ ఫర్నేసులు పనిచేసినప్పుడు రూ. 120కోట్లు అంతకంటే ఎక్కువ లాభాలు సమకూరితే మూడో ఫర్నేస్ తెరిచిన తర్వాత నష్టాలు రావడం వెనుక కారణాలు ఏంటో యాజమాన్యం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాయి. సీబీఐతో సమగ్ర విచారణ జరిపిస్తే వాస్తవాలు, కుట్రలు బహిర్గతం అవుతాయని డిమాండ్ చేస్తున్నాయి.కన్వేయర్ బెల్టుల తెగిపోవడం వెనుక అగంతకులు ఎవరో బహిర్గతం అయితే స్టీల్ ప్లాంట్ వెనుక అసలు ఏం జరుగుతుందో,ఎవరు కుట్రలకు బాధ్యులో తేలిపోయే చాన్స్ ఉందని అంటున్నాయి. ఉత్పత్తి ఆధారంగా జీతాలు ఇవ్వడంపై కార్మిక సంఘాల ఆందోళన స్టీల్ ప్లాంట్లో ఉత్పత్తికి తగ్గట్టు వేతనాలు ఇవ్వడం సరి కాదంటూ స్టీల్ ప్లాంట్ కార్మిక నాయకుడు రామచంద్ర రావు ధ్వజమెత్తారు. సర్క్యులర్ ఆధారంగా నవంబర్లో ఉద్యోగుల జీతాలు కోత విధించిన యాజమాన్యం పై మండిపడ్డారు. దీనిపై కేంద్ర ప్రాంతీయ లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం నిర్ణయాన్ని కేంద్ర ప్రాంతీయ లేబర్ కమిషనర్ ప్రశ్నించినట్లు తెలిపారు. లేబర్ కమిషనర్ సమక్షంలో స్టీల్ ప్లాంట్ యాజమాన్య ప్రతినిధులు, కార్మిక నేతల మధ్య చర్చలు జరిగినట్లు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్లో ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నట్టు యాజమాన్యం వివరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో యాజమాన్యానికి రీజనల్ సెంట్రల్ లేబర్ కమిషనర్ కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. నవంబర్లో కోత విధించిన జీతాలు వీలైనంత త్వరగా త్వరగా చెల్లించాలని ఆయన ఆదేశించారు. డిసెంబర్ నుంచి ఉత్పత్తిని బట్టి జీతాల సర్క్యులర్ ను అమలు చేయకూడదని ప్రాంతీయ లేబర్ కమిషనర్ తెలియజేసినట్లు చెప్పారు. సూచనలపై ప్రాంతీయ లేబర్ కమిషనర్ సమక్షంలో కార్మిక సంఘాలు, యాజమాన్యం ప్రతినిధులు సంతకాలు చేసినట్లు వెల్లడించారు.

# భీమిలి సముద్ర తీరం లో సరిహద్దు వివాదం

**పద్మనాభం, నవంబర్ 03, మేజర్‌న్యూస్:** మరపడవలు మత్స్యకారులకు సంప్రదాయ మత్స్యకారులకు మధ్య గత కొంత కాలంగా రగులుతున్న వివాదం మళ్ళీ తెర పైకి వచ్చింది.ఈ సమస్యకు కుల సంఘం పెద్దలు పరిష్కారం చూపినా వివాదం శాశ్వత ప్రాతిపదికన సద్దుమనగలేదు. వీరి మధ్య స్నేహ పూర్వక వాతావరణం ను దెబ్బతీస్తోంది.పదే పదే విశాఖ కు చెందిన మర పడవల మత్స్య కారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని భీముని పట్నం పరిసర ప్రాంత గ్రామీణ సంప్రదాయ మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 5 రోజులు క్రితం విశాఖపట్నం కు చెందినమరపడవలు వారి దరి దాటి సంప్రదాయ మత్స్యకారులు వేట కొనసాగించే ప్రాంతంలోకి ప్రవేశించడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహించిన సంప్రదాయ మత్స్యకారులు, మరపడవలకు చెందిన జిపిఎస్ ఎకో సౌండ్స్ లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం చెల రేగింది. మర పడవల మత్స్యకారులకు సంబంధించిన సామాగ్రిని తీసుకోవడంతో, వారికి సంబంధించిన కుల పెద్దలు భీమిలి పోలీస్ స్టేషన్లో సంప్రదాయ మత్స్యకారులపై డిసెంబర్ 1వ తేదీన ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాలను డిసెంబర్ 2వ తేదీన సబ్ ఇన్స్పెక్టర్ భరత్ పోలీస్ స్టేషన్ కు పిలిచి మీరు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం లాంటివి చేసి వివాదాలు సృష్టించాలని చూస్తే అందరిపై కేసులు పెట్టవలసి వస్తుందని చెప్పడం జరిగింది. ఇరు వర్గాల వివాదాన్ని విశాఖపట్నం మత్స్యకార జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో చర్చల ద్వారా పరిష్కరించుకోమని ఇరు వర్గాలకు సర్ది చెప్పారు.

### మత్స్యకార జాయింట్ డైరెక్టర్ సమక్షంలో జరిగిన చర్చలు!!

డిసెంబర్ 3వ తేదీన విశాఖపట్నం మత్స్యకార జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఇరు వర్గాలకు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఇకమీదట ఎవరికి నిర్దేశించిన ప్రాంతంలో వారే వేటను కొనసాగించాలని తెలిపారు. మరపడవల మత్స్యకారులు 8 నాటికల్ మైళ్ళు దాటిన తర్వాతే వేట కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా సాంప్రదాయ మత్స్యకార దరిలో వేట చేయకూడదని ఆదేశించారు. అలా కాదు అని నిబంధన అతిక్రమించి ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, గొడవలు పడటం వంటివి చేస్తే ప్రభుత్వం నుంచి వచ్చే మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా నరేన్ ఫిషర్మెన్ వైలెన్స్ చట్టం(ఎమ్ ఎఫ్ వి) కింద లైసెన్స్ లో రద్దుచేసి, కేసులు పెట్టబడునని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వేట కొనసాగించినట్లయితే వాళ్ళ పడవ యొక్క నెంబరు మత్స్యకార అధికారులకు అందించాలని తెలిపారు. అనంతరం ఇరు వర్గాల కుల పెద్దలు మత్స్యకార జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఇకపై నిబంధనలకు విరుద్ధంగా నడుచుకోమని, ఎవరికి కేటాయించిన హద్దులలో వారే వేట కొనసాగించుకుంటామని తెలిపారు. భీమిలి పోలీస్ స్టేషన్లో నమోదు చేసినటువంటి కేసును కూడా మరపడవ మత్స్యకారులు ఉపసంహరించు కున్నారు. అనంతరం వాళ్ళ ఎద్దు నుండి తీసుకున్న జిపిఎస్, యెకో సౌండ్స్ వంటి పరికరాలను వాళ్లకి ఇచ్చేయమని సంప్రదాయ మత్స్యకార కుల పెద్దలు భీమిలి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వద్ద తెలుపుతూ, ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిరిందని పేర్కొన్నారు.

# ఏపీ రాజకీయాల్లో వంగవీటి రంగా కుమార్తె ఎంట్రీ..?

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

ఏపీ రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చేందుకు దివంగత కాపు నేత వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.సడన్ గా ఏపీ పొలిటికల్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇవ్వడం,పైకి రాజకీయాలకు దూరం, సేవా కార్యక్రమాలే తన లక్ష్యం అని చెబుతున్నప్పటికీ అంతర్గతంగా మాత్రం చురుగ్గా పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగానే తాజాగా విజయవాడ వదిలి విశాఖలో ఓ భారీ సభకు ఆమె ప్లాన్ చేశారు. ఈ మేరకు బుధవారం బహిరంగంగానే ప్రకటన చేశారు.వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా డిసెంబరు 26న విశాఖలో రంగనాడు పేరుతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆశా కిరణ్ ప్రకటించారు. రాధా రంగా రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాడు పోస్టర్ ని ఆవిష్కరించిన ఆమె..రాధా రంగ మిత్ర మండలి సభ్యుల్ని చూస్తే ఒక కుటుంబాన్ని చూసినట్లుగా ఉందన్నారు. కుల,మత, రాజకీయాకు అతీతంగా విశాఖలో సభ పెడుతున్నట్లు తెలిపారు. ఇది రంగా అభిమానులు కోసం నిర్వహించే సభ అన్నారు. అన్ని పార్టీ ల్లో ఉన్న అభిమానులు దీనికి రావాలన్నారు.చేయి చేయి కలుపు.. చేజారదు గెలుపు అని నాన్న రంగా చెప్పేవారని, ఇప్పుడు అదే స్లోగన్ తో రాధారంగ మిత్ర మండలి ని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేస్తామని ఆశా కిరణ్ తెలిపారు. తాను ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేదని, రాధారంగ మిత్ర మండలి తరఫున పనిచేయడానికే వచ్చానని మరోసా వెల్లడించారు.ఏ పార్టీ తో ఇప్పుడు తనకు సంబంధం లేదన్నారు.చారిటబుల్ కింద రాధారంగ మిత్ర మండలి పని చేస్తుందన్నారు. తన రాజకీయ నిర్ణయం ఏమైనా ఉంటే తర్వాత చెబుతానన్నారు. ప్రస్తుతం ప్రజలకు తన వంతుగా సేవ చేస్తానని,రాధా రంగ మిత్ర మండలి కార్యక్రమాలు విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. తాను ఈ సభలో ఎటువంటి రాజకీయ ప్రకటన చేయడం లేదని, ఏ పార్టీ లో చేరడంలేదని ఆశా కిరణ్ స్పష్టం చేశారు. రంగా ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే వారంతా ఆయన వారసులే అన్నారు. అన్న వంగవీటి రాధాకృష్ణ తో ఎటువంటి విభేదాలు లేవని కూడా తెలిపారు. అనవసరంగా గాసిప్స్ ప్రచారం చేయవద్దని కోరారు. రేవిశాఖలో జరిగే సభకు వంగవీటి రాధాకృష్ణను ఆహ్వానించారన్నారు. మూడేళ్లు తన పని తీరు, సేవా కార్యక్రమాలు అందరూ చూస్తారన్నారు. రాధారంగ మిత్ర మండలి పెద్దల ఆదేశాలు , సూచనల ప్రకారం తన రాజకీయ నిర్ణయం అప్పుడు ఉంటుందన్నారు.

### కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు ?

అయితే సోదరుడు రాధాకృష్ణతో తనకు విభేదాలు లేవంటూనే ఆమె వేరే కొంపటి పెడుతుండడంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. తన రాజకీయ రంగ ప్రవేశానికి విశాఖను వేదికగా చేసుకున్నట్లు తెలుస్తుంది. విజయవాడలో కాకుండా విశాఖలోనే భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించాలని వెనక వేరే కారణం ఉంటుందని పలువురు భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆమె ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే ఆమె సోదరుడు రాజకీయాలలో ఉన్నారు.

### ప్రధాన పార్టీల వైపు మొగ్గు..

ఆమె ప్రధాన పార్టీల వైపు మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తోంది.ఆంధ్ర ఆర్థిక రాజధాని అయిన విశాఖ వేదికగా తన రాజకీయ శంఖారావాన్ని పూరించేందుకు ఆమె సంసిద్ధంగా ఉన్నారు.కూటమి పార్టీలో ఏదో ఒక పార్టీలో ఆమె చేరే అవకాశం ఉన్నట్లు చర్చలు కొనసాగుతున్నాయి.. అయితే ఇప్పటికే వైసిపి నుంచి ఆమెకు తమ పార్టీలో చేరమని సంకేతాలు వస్తున్నట్లు తెలుస్తుందని ఇస్తున్నారు.అయితే ఏ పార్టీలో చేరాల అనే విషయంపై ఆమె స్పష్టత ఇవ్వలేదు.పలువురు మాత్రం ఆమె పలన పార్టీలోనే ఉంటుంది ఆ పార్టీ ద్వారా ఎన్నికలకు వెళ్తుందని భావిస్తున్నారు.అయితే డిసెంబర్ 26న జరిగే బహిరంగ సభలో దీనిపై ఒక స్పష్టత ఇచ్చే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**ఆరిలోవ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** తోటగరువు రాధాకృష్ణ కల్యాణ మండపంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, తోటగరువు గ్రామ అధ్యక్షుడు మొల్లి అప్పలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు ఒమ్మి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు. అనంతరం రైస్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు మొల్లి రామరాజు, ఉపాధ్యక్షుడు ఒమ్మి వెంకటకృష్ణ, గ్రామ సంఘ కోశాధికారి మొల్లి జగ్గారావు, సహాయ ఆర్గనైజింగ్ కార్యదర్శి పీతల వెంకటేష్, దివ్యాంగుల సభ్యులు పాల్గొన్నారు.

# ఆరిలోవ అడ్డాగా అక్రమ నిర్మాణాలు జోరు..!

**అరిలోవ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** విశాఖ జోన్–2 టౌన్ ప్లానింగ్ లో నియమ నిబంధనలకు పాతరేస్తూ ఎన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి.12,13 వార్డులలో అయితే ఇక చెప్పక్కర్లేదు. ఈ వార్డులల్లో పెద్ద ఎత్తున అక్రమాలు కొనసాగుతున్నాయి.ఇక్కడ అక్రమ ప్లాన్ లతో యథేచ్ఛగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు.అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.రెసిడెన్షియల్ ప్లాన్ల తో ఇక్కడ భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల పేర్లు చెప్పి కిందిస్థాయి సిబ్బంది అడ్డంగా దోచేస్తున్నారు.అధికారులకు నిర్మాణ దారులకు బ్రోకర్లు ఈ మధ్య వర్తిత్వం చేస్తున్నారు.టిపిఓ కనుసన్నల్లో జోన్–2 లో భారీ అవినీతి దందా కొనసాగుతుందని ఆరోపణలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి.ఇక్కడ అధికారులకు అన్ని వివరాలు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.అడ్డగోలు నిర్మాణాల వల్ల ఇక్కడ పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి.జోన్–2 అవినీతిలో కూరుకు పోవడంతో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు,భారీ భవంతులు వెలుస్తున్నాయి.నియమ నిబంధనలకు పాతరేస్తూ రెసిడెన్షియల్ ప్లాన్లతో భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కమిషనర్ తొంగిచూడని పరిస్థితి నెలకొంది. అక్రమ ప్లాన్లతో ఈ నిర్మాణాలు సాగిస్తున్న వారికి అధికారులు పరోక్షంగా సహకరిస్తు ఉండటంతో నిర్మాణదారులు ఇష్టానుసారంగా రెచ్చిపోతూ భారీ భవంతులను నిర్మిస్తున్నారు.వార్డులలో అధికారులు లంచాలు దిగమింగి నిర్మాణ దారులకు కొమ్ము కాస్తున్నారు.వీరి స్థానిక సచివాలయం సెక్రటరీ లే రింగ్ మాస్టర్లు గా మరి పైసా వసూళ్ళు కు తెర లేపుతున్నారు.దీంతో ఈ ప్రాంతాలలో ఇబ్బడిముబ్బడిగా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి టిపిఓ,ప్లానింగ్ సెక్రెటరీ ల సహకరించడం వలనే తాము ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు పలువురు బాహాటంగానే చెబుతున్నారు.అధికారుల చేతి వాటంతో భవనాలు,కమర్షియల్ బిల్డింగ్ ల నిర్మాణాల జోరందుకున్నాయి.లంచాలకు అలవాటు పడ్డ అధికారులు నిర్మాణ దారులకు ఉచిత సలహాలు ఇస్తూ అడ్డంగా ఎలా నిర్మాణాలు చేపట్టాలో తెలియజేస్తున్నారు.ప్రతి నిర్మాణం దగ్గర నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును చూసుకొని దానికి తగినట్లుగా తమ వాటాను డిమాండ్ చేస్తున్నారు.కింద స్థాయి సిబ్బంది నుంచి పైన ఉన్న అధికారులకు కూడా వారి స్థాయికి తగినట్లుగా వాటాలు వెళ్తుంటాయని పలువురు ఆరోపిస్తున్నారు.అక్కడి స్థానికులతో పాటు అక్రమ నిర్మాణదారులు కూడా సహకరించడం వలనే పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకుంటున్నట్లు చెబుతున్నారు.

## ప్లానింగ్ సెక్రెటరీలే రింగ్ మాస్టర్లు..?

జీవీఎంసీ జోన్ - టూ పరిధిలోని 12,13 వార్డులలో కొనసాగుతున్న అక్రమ భవన నిర్మాణాలకు ఏసీపీ,టిపిఓ,టిపిఎస్ లపై బహిరంగంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ ప్లాన్ల మంజూరుకు ఏసిపి,కిందిస్థాయి సిబ్బంది సహకరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.వాస్తవంగా కొన్ని ఇళ్ల నిర్మాణానికి సంబంధించి నిబంధనల మేరకు ప్లాన్ల మంజూరు చేయడానికి వీలు కానప్పటికీ కూడా అక్రమ మార్గంలో ప్లాన్ల మంజూరు కావడంపై పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై స్థానిక టిడిపి, జనసేన నాయకులు ఏసీపీ పై వస్తున్న ఆరోపణలపై ధ్వజమెత్తారు. ఏసీపీ వ్యవహారం పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కమిషనర్ కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో లంచగొండి అధికారులకు తిరుగులేకుండా పోయిందని అంటున్నారు. నిబంధలను ఖాతర చేయకుండా అవినీతికి పాల్పడుతూన్నారని పేర్కొంటున్నారు.

## సంతపాలెం అక్రమ అంతస్థుల కు సెక్రెటరీ శ్రీకాంత్ అండదండలు..!!

అరిలోవ జీవీఎంసీ 12వ వార్డు చినగదిలి సంతపాలెం లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. సచివాలయం సెక్రటరీ నుంచి మొదలుకొని టౌన్ ప్లానింగ్ అధికారుల వరకు ముడుపులు చెల్లిస్తే చాలు నిబంధనలు కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కట్టేసుకోవచ్చు.సంతపాలెం నేషనల్ ఫార్మసీ పైన అక్రమ అదనపు అంతస్తులు కు 21 సచివాలయం సెక్రెటరీ శ్రీకాంత్ భారీ మొత్తంలో బిల్డింగ్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ టౌన్ ప్లానింగ్ ఏ సి పి కి సంబంధిత అధికారులకు ఆయన చేతుల మీదుగా ముడుపులు అందిస్తున్నారనే విమర్శలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి.తన సచివాలయం పరిధిలో ఏ అదనపు అంతస్తులు వెయ్యాలన్న సెక్రటరీని సంప్రదిస్తే చాలు.... బిల్డింగ్ యాజమానులకు ఒక్కొక్క అదనపు అంతస్తుకు ఒక్కొక్క రేట్ చెబుతూ ఆయనే పర్మిషన్లు ఇచ్చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కూడా చక్రం తిప్పుతూ డబ్బులు వసూలు చేసేవాడని ఇతను పై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. నేషనల్ ఫార్మసీ పై వేసినంతస్తులకు ఫిర్యాదులు రావడంతో ఆయనే దగ్గరుండి పై అదనపు అంతస్తుకు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో చిన్న రంధ్రం పెట్టించి, భారీగా సొమ్ములు ముట్టడంతో కొద్ది రోజుల్లోనే మూసి వేయించాడు. సెక్రటరీ శ్రీకాంత్ పై జీవీఎంసీ కమిషనర్ సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జర్నలిజం విభాగాధిపతిగా ఆచార్య వినయ్ కుమార్




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతిగా ఆచార్య సీ. ఎం. వినయ్ కుమార్ నియమితులయ్యారు. ఈరోజు ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో ఆచార్య వినయ్ కుమార్ కు విభాగాధిపతిగా ఉత్తర్వులను అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా విభాగాధిపతిగా నియమితులైన వినయ్ కుమార్ ను అభినందించారు శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్న తరుణంలో విభాగ విద్యార్థులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులను మీడియా రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దే విధంగా బోధనా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆచార్య వినయ్ కుమార్ విభాగాధిపతిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఆచార్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏసీబీ వలలో అవినీతి అధికారి..

**గాజువాక, డిసెంబర్ 03, మేజర్‌న్యూస్:** అవినీతి వద్ద ప్రజా సేవ ముద్దు అని ప్రభుత్వాలు పదేపదే చెబుతున్న అడ్డుగోల సంపాదన అధికారుల తీరు మారడం లేదు.ప్రతి పనికి రేటు కట్టి ప్రజల ను వేధిస్తూ కాసులు వసూళ్లు కు పాల్పడుతున్నారు.తాజాగా విశాఖ గాజువాక లో పది వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా ఏసీబీ అధికారులకు చిక్కిన సర్కిల్ -3 ఏ.ఎస్.వో టీ. అధికారి కృష్ణ.ఆరు నెలల క్రితం అక్రమ రేషన్ బియ్యంతో రెండు ఆటోలను గాజువాక సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన ఆటోలను విడుదల చేయమని హైకోర్టు ఆదేశాలు అనుసరంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కూడా భాధితుల పక్షాన ఆటోలు విడుదలకి సర్కిల్ -3 ఏ.ఎస్.వో కృష్ణకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రెండు ఆటోలు విడుదలకి నెల రోజులగా బాధితులు ఏ.ఎస్.వో కృష్ణ చుట్టు తిరిగితున్న పట్టించుకునే దాఖలు లేకపోవడంతో బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు.సీజ్ చేసిన ఆటోలు విడుదల చేయాలి అంటే 10 వేలు ఇవ్వాలని ఏ.ఎస్.వో కృష్ణ డిమాండ్ చేశాడు.ఇప్పటికే చితికి పోయిన డ్రైవర్లు లంచం ఇవ్వడానికి ఇష్ట పడలేదు దీనితో బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసారు.పక్క ప్లాన్ తో బుధవారం మధ్యాహ్నం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా ఏ.ఎస్.వో కృష్ణ ఏసీబీ వలలో చిక్కాడు.నిందితుడు పైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఏసీబీ డిఎస్పీ రమణ మూర్తి వెల్లడించారు.

# నూతన జోనల్ కార్యాలయాలను పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెండు జోనల్ కార్యాలయాలను మంజూరు చేసిన నేపథ్యంలో 51 వ వార్డు మాధవధార వుడా లేఔట్ లో నిర్మాణ దశలో ఉన్న జీవీఎంసీ నార్త్ జోన్ కార్యాలయాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఆ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని సదుపాయాలతో విధులు కార్యాచరణకు సిద్ధం చేయాలని , వార్డు నెంబర్ 85 లో రాజీవ్ గాంధీ కల్యాణ మండపం లో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటుకు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తి చేసి సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణరాజును ఆదేశించారు. బుధవారం ఆయన మాధవధార వుడా లేఅవుట్ లో తాత్కాలికంగా సిద్ధం చేసిన నార్త్ జోన్ కార్యాలయాన్ని, అగనంపూడి లో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయం ఏర్పాటుకు సూచించిన రాజీవ్ గాంధీ కళ్యాణమండపాన్ని అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉత్తర్వుల మేరకు ప్రస్తుతమున్న మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ 8 జోన్లకు బదులుగా 10 జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందులో నార్త్ జోన్ ఏర్పాటు చేయుటకు వార్డ్ 51 నందు మాధవధార వుడా లేఔట్ లో నిర్మాణ దశలో ఉన్న మూడంతస్తుల భవనాన్ని పరిశీలించి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధాన ఇంజనీర్ కు ఆదేశించారు. ఆ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని విభాగాలను , నియమించిన అధికారులు, ఉద్యోగుల కేటాయింపును పరిశీలించి , విధులకు కావలసిన ఫర్నిచర్, స్టేషనరీ, లైటింగ్ ,ఫ్యాన్స్ ,నేమ్ బోర్డ్స్, ఎంట్రెన్స్ గ్లో సైన్ బోర్డ్ ,కంప్యూటర్ సిస్టమ్స్, టేబుల్స్, చైర్స్ ,వీడియో కాన్ఫరెన్స్ సిస్టం, పార్కింగ్ స్పేస్ ,ల్యాండ్ స్కేప్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి కార్యాచరణకు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీర్ కు, జోనల్ కమిషనర్ బి.రాము కు ఆదేశించారు.అనంతరం ఎన్.ఎ.డి. కొత్త రోడ్డు సమీపంలో వెస్ట్ జోన్ కార్యాలయం ( ప్రస్తుతం జోన్ 5 జ్ఞానాపురం కార్యాలయం) శాశ్వతంగా ఏర్పాటు చేసుకునేందుకు అనువైన స్థల పరిశీలన చేయాలని జోనల్ కమిషనర్ బి. రాముకు ఆదేశించారు. అనంతరం 85వ వార్డులో రాజీవ్ గాంధీ కళ్యాణ మండపాన్ని పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన అగనంపూడి జోన్ కార్యాలయాన్ని తాత్కాలికంగా స్టేడియంలో ఏర్పాటు చేసేందుకు పెయింటింగ్ వేసి,అన్ని మౌలిక సదుపాయాలతో డిసెంబర్ 15 నాటికి జోనల్ కార్యాలయం కార్యాచరణకు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి, పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు పద్మావతి, తారా ప్రసన్న ,దిలీప్ , ఎం.ఆర్.ఎస్. అప్పారావు, ఉపకార్య నిర్వహక ఇంజనీరు భరణి కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్రావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏపీడి పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.




## 5న బాడంగిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**బాడంగి, డిసెంబర్ 3 (మేజర్ న్యూస్) :** మండల ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే. రంగారావు ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ శుక్రవారం బాడంగి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్. రామకృష్ణ తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అన్ని మండల స్థాయి అధికారులు తమ శాఖల నివేదికలతో పాటు సబ్‌డివిజనల్ స్థాయి అధికారులతో కలిసి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## వైయస్సార్ కోటి సంతకాలకు కొత్త ఊపు!

### అనూష రాకతో పార్టీ క్యాడర్‌లో నయా జోష్.!



**మెరకముడిదాం డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** ప్రైవేటు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె డాక్టర్ బొత్స. అనూష బుధవారం మెరక ముడిదాం, సోమలింగాపురం గ్రామాల లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈమె మొదటగా సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కళాశాల ప్రాంగణంలో కాకుండా బయట ప్రదేశంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొత్స. అనూషకు మండల వైయస్సార్ పార్టీ నాయకులు కోట్ల. విశ్వేశ్వరరావు శిరివూరు. వెంకటరమణ రాజు పెదబాబు, తాడ్డి. వేణుగోపాలరావు, ఎంపీటీసీ సీతారాం, ఊటపల్లి సర్పంచ్ సంగం రెడ్డి. వెంకటలక్ష్మి, శిరువూరు. కృష్ణమూర్తి రాజు, పిఎసియస్ మాజీ సెక్రటరీ శిరువూరు. కృష్ణమూర్తి రాజు, పప్పల. కృష్ణమూర్తి, పల్లి. కృష్ణమూర్తి నాయుడు, అప్పలనారాయణ, లెంక. త్రినాధ గౌరీనాయుడు స్వాగతం పలికారు. అనంతరం మెరకముడిదాం మూడు రోడ్ల జంక్షన్ వద్ద జరిగిన కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న డాక్టర్ బొత్స.అనూషకు మాజీ రాష్ట్ర క్షత్రియ సంఘం డైరెక్టర్, మాజీ సర్పంచ్ శివ రామ కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ లెంక. భాస్కరరావు, గుర్రాజు, గంట్యాడ. రామారావు, కొమ్ము శంకర్రావు, లెంక. శ్రీను, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికారు. అనంతరం సంతకాల సేకరణ చేపట్టారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పుష్కలం




**నెల్లిమర్ల, డిసెంబరు 3, మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీతో పైకి ఎదగాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో–ఏ ప్రీవెన్షన్ ఆఫ్ సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేషన్ అండ్ అబ్యూజ్ అండ్ కేరీర్ ఆపర్చ్యునిటీస్–అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులు కాలాన్ని సద్వినియోగం చేసుకోవడంతోపాటు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. 2(ఎ) సిటిఆర్ ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ యు.కార్తీక్ ఐక్యరాజ్యసమితిలో ఉపాధి అవకాశాలు అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏఏ రంగాల్లో అవకాశలు ఉన్నాయో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎవరు ఊహించని విధంగా అన్ని రంగాల్లో కూడా భారీ వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సంక్షోభాలలో ఉన్న దేశాలలో పనిచేసిన వారికి అత్యధిక వేతనాలు ఉంటాయన్నారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు కమాండింగ్ ఆఫీసర్ కార్తీక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ ఎ. సతీష్ నాయక్ సుబేదార్ సుబ్రహ్మణ్యం పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనీస మౌలిక సదుపాయాలపై అధికారులు చొరవ తీసుకోవాలి

– బెల్ట్ షాపుల పైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన మహిళలు

– పసుపంలో నిర్వహించిన మన ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమంలో వీధి వీధినా పరిశీలించిన ఎమ్మెల్యే



**పూసపాటిరేగ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** గ్రామంలో ఏ వీధి చూసిన మౌలిక సదుపాయాల కల్పనలో అట్టడుగును వండడంపై ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని పసుపం పంచాయితీలో మన ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి ఎమ్మెల్యే మాధవి గ్రామానికి విచ్చేసిన వెంటనే స్థానిక ప్రాథమిక పాఠశాలను పరిశీలించి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను మోడల్ పాఠశాల గా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేసి చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఆ వెంటనే గ్రామ ప్రధాని వీధిలో రహదారులు పూర్తిగా గుంతలుగా మారడంతో పాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి అన్న విషయాన్ని ఎమ్మెల్యే లోపం నాగ మాధవి దృష్టి తీసుకువెళ్లగా సాధ్యమైనంత వరకు రహదారిని మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. సిసి రహదారిని ఆనుకునే ఆర్డబ్ల్యూఎస్ టేపులు ఉండడంపై ఆ శాఖ అధికారి హేమంత్ పై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. కాలువలు కూడా పూర్తిగా ఆక్రమణకు గురి కావడమే కాకుండా మురుగునీరు నిలిచిపోవడంతో సంబంధిత అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సుజలధార పథకం కూడా అమలు కావడం లేదని కుళాయిలు వేసినప్పటికీ సుజలధార పథకం అమలు కాకపోవడం పట్ల ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకువెళ్లగా, మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోని ఇదే పరిస్థితి ఉందని, ఈ పథకానికి సంబంధించిన కాంట్రాక్టర్ 34 కోట్ల వరకు గతంలో పనులు చేసినప్పటికీ పథకం నిర్వీర్య పరిచిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇకనుంచి సుజల ధార పథకం సంబంధించిన పనులను ఆ గుట్టేదారునికి ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారి హేమంత్ కు స్పష్టం చేశారు.

గ్రామంలో మద్యం గొలుసు దుకాణాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ పలువురు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మాధవి మహిళల ఫిర్యాదు మేరకు గొలుసు దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై దుర్గాప్రసాద్ కు ఆదేశించారు. మరికొందరు గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు సంభవిస్తున్నాయని తాగునీటి సమస్యలనే ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందా లేక ఇతరత్రా కారణాలయమైనా ఉన్నాయా అన్న కారణంగా అనారోగ్య సమస్యల బారిన పడుతున్నామంటూ పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా దీనిపై పూర్తిగా విశ్లేషించి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ఏ అభివృద్ధి జరగడం లేదని ఎమ్మెల్యేగా ఉండి మాకు ఏం చేశారంటూ ఓ వ్యక్తి ఎమ్మెల్యేను ప్రశ్నించగా తాను ఉపాధి హామీ నిధులు కింద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆ పనులు జరగకుండా స్థానిక సర్పంచ్ తీర్మానాలు ఇవ్వకుండా పట్టురు పడడం వల్లనే అభివృద్ధి జరగడం లేదని ఈ విషయాన్ని మీ సర్పంచ్ కూడా చెప్పాలంటూ ఎమ్మెల్యే విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల రఘు, పతివాడ శ్రీనివాసరావు, ఏఎంసీ ఉపాధ్యక్షురాలు బాసి దుర్గ, సర్పంచులు దేశెట్టి గణేష్, కుమార్, వాళ్ళ శ్రీరాములు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి: ఎంపీడీవో

**చీపురుపల్లి డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపిడిఓ ఇప్పలవలస సురేష్ కోరారు. చీపురుపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామాల వారీగా రానున్న ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సాధించాలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని వారి కలలను సహకారం చేసుకోవాలన్నారు. ప్రత్యేకించి విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, వ్యవసాయం, సుస్థిర జీవనోపాదులు, ఆస్తుల సృష్టి, ప్రవర్తనలో మార్పులు, సామాజిక భద్రత, సామర్థ్యాల పెంపు తదితర అంశాల పట్ల




మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. మండలం లో గల అన్ని మహిళా సంఘాలను బాగా నడిపించు కోవాలని, తద్వారా బ్యాంకు నుండి, వెలుగు నుండి, స్త్రీనిధి నుండి అప్పులు తీసుకొని , జీవనోపాధికి ఉపయోగించికొని, అభివృద్ధి సాధించుకొని, మహిళల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆయన కోరారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కి అవసరమైన సహాయం, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ డి పి ఎం జి సీతారామయ్య , ఏపిఎం ఎన్ అప్పలనాయుడు, డి జి ఎం దుర్గాప్రసాద్, సీసీలు వివోఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రామస్వామి దేవస్థానంలో హనుమత్ వ్రతం

**నెల్లిమర్ల, డిసెంబరు 3, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామ స్వామి దేవస్థానంలో బుధవారం హనుమద్ వ్రతం సందర్భముగా ఆంజనేయ స్వామికి విశేష అర్చన కార్యక్రమం నిర్వహించారు. రామస్వామి దేవాలయంలో ప్రాత:కాలార్చన బాల భోగం. అయిన తర్వాత యాగశాలలో సుందరకాండ హవనం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు నిత్య కళ్యాణం నిర్వహించిన తరువాత ప్రతి సంవత్సరము మార్గశిర మాస శుద్ధ త్రయోదశి భరణి నక్షత్రం నాడు వచ్చే హనుమాన్ వ్రతము పురస్కరించుకుని ఆంజనేయ స్వామికి పంచామృతంలో అభిషేకం, తమలపాకులు సింధూరంతో సహస్ర నామార్చన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వై శ్రీనివాసరావు సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# విభిన్న ప్రతిభావంతుల లో ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని కలిగించాలి..

### : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం డిసెంబర్ 3 మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా జిల్లా కలెక్టర్ మరియు నరసన్నపేట శాసనసభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన పథకాలను అందించుట జరుగుచున్నదనీ, విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ ద్వారా దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలు, మూడు చక్రాల సైకిళు ,, చంక కర్రలు, వీల్ చైర్స్, అందులకు చేతి కర్రలు కళ్ళజోళ్ళు, శ్రావణ యంత్రములు, కృత్రిమ అవయవములు అందించుట జరుగుచున్నదని తెలిపారు. ముఖ్యంగా స్వాభిమాన్ కార్యక్రమం ద్వారా ప్రత్యేక గ్రీవెన్స్ లో దివ్యాంగుల సమస్యలు పరిష్కారం చేయుట జరుగుతున్నదని అన్నారు. దివ్యాంగులకు వైద్య సదుపాయాలు కల్పించడంతోపాటు వీరికి ప్రభుత్వం ఉద్యోగములలో 4 శాతం రిజర్వేషన్ లు, ఉన్నత విద్య కోర్సులలో 5 ఐదు శాతం ఇట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దృష్టిలోపం (సైట్ కు)కలిగిన వికలాంగులకు ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్ లో ఏ.ఐ స్పెట్స్ అందుబాటులో ఉనట్లు తెలిపారు. తదుపరి నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వారికి అందరం సేవచేయాలని ప్రభుత్వం దివ్యాంగుల పట్ల చిత్తశుద్ధితో అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని ముఖ్యంగా వికలాంగులకు అందిస్తున్న వికలాంగు పింఛన్ను ఈ ప్రభుత్వం ఆరు వేలు ఇస్తుందిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వం ముందంజలో ఉందని, వీరికి గృహాలు మంజూరు, కుటుంబ పింఛను వర్తింపు అన్ని రకముల రిజర్వేషన్లు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు లాప్టాప్ లు అందించారు. తదుపరి వికలాంగుల దినోత్సవం సందర్భంగా నవంబర్ 28వతేదిన ఏర్పాటుచేసిన దివ్యాంగుల క్రీడల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్, మరియు శాసనసభ్యులు బగ్గు వెంకటరమణమూర్తి, శాసనసభ్యులు గొండు శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విపన్న ప్రతిభవంతుల శాఖ ఇన్చార్జి ఏడి బి షైలజ, సంబంధిత శాఖ సిబ్బంది, దివ్యాంగులు, విద్యా వాలంటీర్స్ పాల్గొన్నారు.

# కల్లాలల్లో దాన్యం – కళ్ళల్లో దైన్యం

**– ధాన్యం కొనుగోలులో అలసత్వం – తరుగు పేరిట మిల్లర్ల దోపిడీకి రంగం సిద్ధం – ఆవేదన వ్యక్తం చేస్తున్న కంబకాయ రైతులు**





**నరసన్నపేట, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** నరసన్నపేట మండలం కంబగాయ గ్రామానికి చెందిన వరి రైతులు పండిన పంటను అమ్ముకోలేక, దాచుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ఆసక్తి చూపించకపోవడం, తరుగు పేరిట, పర్సంటేజ్ ల పేరిట అదనముగా ఐదు నుంచి 10 కేజీలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఏం చేయాలో పాలుపోని స్థితికి రైతులు చేరుకున్నారు. రెండు నుండి నాలుగు కేజీలు ఇచ్చేందుకు రైతులు సిద్ధపడ్డామని తెలియజేశారు. అయినా ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సుముఖత చూపడంలేదని రైతులంటున్నారు. సచివాలయాల్లో సిబ్బంది ధాన్యం నాణ్యత పరిశీలించినప్పుడు 90% గా నిర్ధారిస్తున్నారని, ధాన్యాన్ని మిల్లుకు తీసుకువెళ్లాక నాణ్యత 60 శాతం మాత్రమే ఉందని తిరిగి తీసుకుపోవాలని మిల్లర్లు వారి సిబ్బంది ఒత్తిడి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కొంతమంది రైతులు ధాన్యాన్ని మిల్లుకు తీసుకెళ్లి తిరిగి తేవడం జరిగిందని రైతులంటున్నారు . పండిన పంటను అమ్మేందుకు అవకాశం లేకపోవడం, పెట్టుబడి రూపంలో కోతలకు నూర్పులకు, ట్రాక్టర్ అద్దెలకు అధిక మొత్తంలో చెల్లించి దీనావస్థకు చేరుకున్నామని రైతులు అన్నారు.గ్రామానికి చెందిన కొంత మంది రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారని నేపముతో రైతుల వద్ద నుండి నరసన్నపేట పరిసర ప్రాంతాల్లోని మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయవద్దని నిర్ణయం తీసుకున్నట్టు తమకు సమాచారం ఉందని రైతులు తెలియజేశారు. రైతే రాజుని అంటున్న నేడు పండిన పంటను అమ్ముకొని స్థితికి చేర్చాయని, క్షణక్షణం భయంతో ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. భగవంతుడు సహకరించి పంటబాగా పండిందని, కానీ అమ్మేందుకు అవకాశం లేకపోవడం ప్రభుత్వ అధికారుల పనితీరుకు నిదర్శనమని అని రైతులు అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు కేవలం ప్రకటనలకు, మాటలకే పరిమితం అవుతున్నారని, మిల్లర్ల దోపిడీని నిరోధించడంలో విఫలమయ్యారని రైతులు అంటున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా రైతులు పండించిన ధాన్యం నిల్వలు కనిపిస్తాయని, ధాన్యము నిల్వలు కల్లాల్లోనే ఉన్నాయని, గత మూడు రోజులుగా తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో గుండెలు అదిరిపోయాయని, వర్షం పడితే ధాన్యం తడిచిపోతాయని, అప్పుడు కొనేందుకు ఎవరు ముందుకు వస్తారో అధికారులు సమాధానం ఇవ్వాలని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపి ధాన్యం కొనుగోలుకు సహకరించాలని, మిల్లర్ల దోపిడీని నిరోధించాలని కంబకాయ గ్రామానికి చెందిన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించండి

**– డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాసరావు**



**సంతబొమ్మాళి, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించాలని మండలం డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలో గల పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వివిధ రకాల వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలకు అప్రమత్తం చేయాలని, తడి చెత్త పొడి చెత్త మేనేజ్మెంట్పై తెలియజేయాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే వినియోగించాలని తెలియజేయాలని, ఆయా గ్రామాల్లో ఉన్న నీటి వనరులలో క్లోరినేషన్ తరచూ చేస్తూ ఉండాలని సూచించారు. నిలువ ఉన్న ఆహార పదార్థాలు తినరాదని అన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# అవగాహనతోనే సరి... ఆచరణ మరి...!

**– పారిశుధ్యం నాణ్యత పై మండలాధికారుల అవగాహన కార్యక్రమం**

**– కనీస ప్రమాణాలు పాటించని నిర్వాహకులు**



**నరసన్నపేట, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** నరసన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సినిమా హాల్స్, హొటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, యాజమాన్యాలు యాజమాన్యాలతో మండల అభివృద్ధి అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సినిమా థియేటర్లు హొటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, నాణ్యత లోపం కలిగిన తినుబండారాలు అమ్మ రాదని, హొటల్స్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో వినియోగదారులకు వేడినీటి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ద్రాక్షాయిని, రమేష్ వైద్యులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

**– అధికారులు అవగాహన కార్యక్రమాలకే పరిమితమా**

నరసన్నపేట పట్టణంలో నిర్వహిస్తున్న హొటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ సినిమా థియేటర్లు కనీస పారిశుధ్యం, నాణ్యత కలిగిన ఆహార పదార్థాల అమ్మకం, హొటల్సు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో వేడి నీటిని అందజేయడం, పాటించిన ఘటనలు భూతద్దం పెట్టి వెతికినా కనిపించవు. అధికారులు అవగాహన కార్యక్రమాలతో సరిపెట్టి ఎటువంటి తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల ప్రజా ఆరోగ్యం దెబ్బతింటుంది. కనీస నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు అంటున్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎటువంటి ప్రయోజనము ఉండదని, ప్రభుత్వ నియమాలు నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవ్వాలని, అప్పుడే మార్పు మొదలవుతుందని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెట్రోల్ బంకు పరిశీలించిన గిరిజన

### : కార్పొరేషన్ చైర్మన్ శ్రావణ్

**– డిశంబర్ లోగా నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



**కొత్తూరు, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** కొత్తూరు నాలుగు రోడ్లు జంక్షన్ సమీపంలో పాలకొండ రోడ్డులో గిరిజన కార్పొరేషన్ (జిసిసి) ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న పెట్రోల్ బంకు ను రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కి డారి శ్రావణ్ కుమార్ బుధవారం పరిశీలించారు. డిశంబర్ నెలాఖరు లోగా పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. హెచ్ పీ సియల్ ఆర్థిక సహాయం తో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు డిశంబర్ నెల లోగా పూర్తి చేసి వాహనదారులకు నాన్యమైన పెట్రోల్ అందుబాటు లోనికి తీసుకు రావాలని జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు. ఆయన వెంట జిసిసి డి యం సంధ్యారాణి, మేనేజర్లు డి కృష్ణ , జి నరసింహులు ,తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇంచార్జి పడాల భూదేవి, సుమంతనాయుడు,జి సింహాంద్రి మోహన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గీతం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతనంగా ప్రారంభించిన "టెక్నాలజి ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ కోర్సులో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమలోని వినూత్న ఆలోచనలను ఆకర్షణీయమైన ఇంజనీరింగ్ నమూనాల రూపంలో బుధవారం ప్రదర్శించారు. విద్యార్థులు అధునాతన ఉపకరణాలతో పాటు 3డి ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, గ్రైండిరగ్, స్మార్ట వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి రైతలకు ఉపయోగ పడే పరికరాలు, ఇనుము, ప్లాస్టిక్‌లు మరియు చెక్కతో సాంకేతిక ఉత్పత్తులను రూపొందించి యువ ఆలోచనలను చాటిచెప్పారు. గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు దాదాపు 150 మంది బృందాలుగా ఏర్పడి దాదాపు 32 కి పైగా సాంకేతిక ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. అగ్ని ప్రమాధాలలో రక్షించే రోబోట్, వర్షపునీటిని నిల్వచేసే పరిజ్ఞానం, స్మార్టక్రీడా పరికరాలు, అంధులకు మార్గం చూపించే పరికరాలు, సౌర్యశక్తితో నడిచే పరికరాలు, ఎలక్రికల్‌తో నడిచే గోకార్ట్ వాహనం, టెస్ట్‌ట్యూబ్‌లను శుభ్రంచేసే వాషింగ్ మిషన్లు, ఆకర్శణీయ వ్యవసాయ ఉపకరణాలు, పనిముట్లు, తీర ప్రాంతాల పరిశుభ్రతకు ఉపయోగించే యంత్రాలు, వరదముప్పును గుర్తించే వంతెనలు పరికరాలు, స్మార్ట్ పార్కింగ్, సౌర యంత్రాలను శుభ్రపరిచే సామగ్రి, చేతి సంజ్ఞనల ఆధారంగా పనిచేసే రోబోట్‌లు, వైద్య రంగంలో ఉపయోగపడే రోబో చేతి నమూనాలు ,యంత్రాలను ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు తమ కోర్సులో అభ్యసించిన అంశాల ఆధారంగా సెన్సార్‌లు, మోటార్‌లు, మైక్రోకంట్రోలర్‌లను తప్పనిసరిగా ఉపయోగిస్తూ అవసరమైన చోట 3డి ప్రింటింగ్ ద్వారా తమ సాంకేతిక నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ఈ వైజ్ఞానక ప్రదర్శనకు హాజరై విద్యార్థులను అభినందించారు. గీతం మెకానికల్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి, నగరంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ నమూనాలను గుర్తించి నగదు బహుమతులు, సర్టిఫికేట్‌లు అందజేశారు.

# భవితా కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**పద్మనాభం, డిసెంబర్ 03, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల భవితా కేంద్రం ఎంపీపీ స్కూల్, రెడ్డిపల్లి లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా దివ్యాంగ మరియు సాధారణ పిల్లలతో కలసి వైకల్యంపైన అవగాహనా ర్యాలీ నిర్వహించాము. అదేవిధంగా ఆటలు, పాటలు, నృత్యం, చిత్రకళ వంటి పోటీలు నిర్వహించాము. కార్యక్రమం ప్రారంభించే ముందు భవితా కేంద్ర రిసోర్స్ పర్సన్ లు భవితా కేంద్రం ద్వారా అందజేయబడుతున్న సేవలైన సంసిద్ధతా బోధన, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీలతో పాటుగా ఎయిడ్స్, ఉపాకరణాలు, రవాణా భత్యం, సహాయక భత్యం, బాలికల అదనపు భత్యం, ఉపకార వేతనాలు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యా శాఖాధికారి- బాబూలాల్ మాట్లాడుతూ మండలంలో గల బడి ఈడు గల దివ్యాంగ పిల్లలు మరియు వారి తల్లిదండ్రులందరూ కూడా ఈ భవితా కేంద్రం ద్వారా అందజేయబడుతున్న వివిధ రకాలైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైకల్యం గల పిల్లలలో ప్రత్యేకమైన సామర్థ్యాలు అంతర్లీనంగా ఉంటాయని, వాటిని ప్రత్యేకమైన బోధనా పద్ధతుల ద్వారా బయటకు తీయాలని సూచించారు. అనంతరం అతిథిగా విచ్చేసిన రెడ్డిపల్లి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎం ఎస్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త హెలెన్ కెల్లర్ వినికిడి మరియు దృష్టిలోపం కల్గి ఉన్నప్పటికీ ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.అనంతరం



పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపాక విజయ కుమార్ దీక్షితులు విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు బోధనా సిబ్బంది మరింతగా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భవితా కేంద్ర రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరావులు , స్పెషల్ టీచర్ హైమా ,ఎంపీపీ స్కూల్ - రెడ్డిపల్లి ఉపాధ్యాయులు రెడ్డిపల్లి రవి శంకర్ , సురేష్ , అంగన్వాడి సిబ్బంది మరియు దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారత్-దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ పై ఏసిఏ అధికారుల సమీక్ష..

## • స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలించిన ఏసిఏ-విడిసిఏ అధికారులు



**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)**

మధురవాడ వైఎస్ఆర్ ఏసిఏ-వీడిసిఏ స్టేడియంలో డిసెంబర్ 6న జరగనున్న భారత్-దక్షిణాఫ్రికా మధ్య 3వ వన్డే మ్యాచ్‌కు భారీగా ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో, ఏసిఏ ఉన్నతాధికారులు ఈరోజు గ్రౌండ్, పిచ్, అవుట్‌ఫీల్డ్, స్టేడియం సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. సమీక్షలో ఏసిఏ సీఓఓ గిరిష్ డాంగ్రే, చీఫ్ క్యూరేటర్ నాగ మల్లయ్య, స్టేడియం ఇన్‌చార్జ్ జేకేఎం రాజు, సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఆర్వీ చి. ప్రసాద్, మీడియా మేనేజర్ వై. వెంకటేష్ ఈ సందర్భంగా పాల్గొన్నారు.పిచ్ తయారీ, గడ్డి కటింగ్, డ్రైనేజ్ వ్యవస్థ, లైటింగ్, ప్రేక్షకుల సీటింగ్, పార్కింగ్, భద్రత, మీడియా బాక్స్, ప్రసార సదుపాయాలు వంటి అన్ని విభాగాలను విడివిడిగా పరిశీలించి, మ్యాచ్ సందర్భంగా ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా

గిరిష్ డాంగ్రే మాట్లాడుతూ విశాఖ స్టేడియం రాష్ట్ర గౌరవం,అంతర్జాతీయ ప్రమాణాలకు ఎటువంటి రాజీ ఉండదు,ఆటగాళ్లు, ప్రేక్షకులకు అత్యుత్తమ అనుభవం కల్పిస్తామన్నారు.నాగ మల్లయ్య చీఫ్ క్యూరేటర్ మాట్లాడుతూ సమతుల్యమైన వన్డే పిచ్ సిద్ధంహ ఉందన్నారు. బ్యాటింగ్-బౌలింగ్ రెండింటికీ సహాయపడేలా పిచ్ తయారు చేసినట్లు చెప్పారు. జెకెఎం రాజు స్టేడియం ఇన్‌చార్జ్ మాట్లాడుతూ సీటింగ్, భద్రత, సదుపాయాలు అన్నీ సిద్ధం చేసినట్లు తెలిపారు.ప్రేక్షకులు ఏ అసౌకర్యం లేకుండా మ్యాచ్‌ను ఆస్వాదిస్తారుని తెలియజేసారు.ఈ ఉత్కంఠభరితమైన సమరం ఈ మ్యాచ్ సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే అవకాశంతో, భారత క్రికెట్ అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకుందిన్నారు. వేలాది మంది ప్రేక్షకులు స్టేడియంలో ప్రత్యక్షంగా మ్యాచ్‌ను వీక్షించనున్నట్లు ఇప్పటికే అంచనా వేశారు.

### ప్రేక్షకులకు ఏసిఏ ఆహ్వానం

అధికారులు విశాఖ ప్రజలను, కుటుంబాలను, అభిమానులను డిసెంబర్ 6న స్టేడియంలో ప్రత్యక్షంగా మ్యాచ్‌ను ఆస్వాదించమని ఆహ్వానిస్తూ, "అన్ని ఏర్పాట్లు పర్ఫెక్ట్‌గా ఉన్నాయి" అని స్పష్టం చేశారు.

# నేరాల నియంత్రణ దృష్ట్యా "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్





**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ లో నేరాల నియంత్రణ దృష్ట్యా సీపీ .శంఖబ్రత బాగ్చి ఆదేశాల తో కమిషనరేట్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.బుధవారం తెల్లవారుజామున నుండి టూ -టౌన్, ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్లో పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణ దృష్ట్యా "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ నిర్వహించారు,ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీ చేస్తున్న సమయంలో ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 33 మద్యం బాటిళ్లను మరియు సరియైన ధృవపత్రాలు లేని 03 వాహనాలను గుర్తించారు.అలాగే టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా మద్యం అమ్మకాలు చేసిన వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేశారు.

# మచిలీపట్నం రేవల్లె రైల్వేలైన్ లోక్ సభ లో 48 వ ప్రశ్న వల్లభనేని

**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మచిలీపట్నం రేపల్లె రైల్వే లైన్ పై లోక్ సభలో 48 వ ప్రశ్న వల్లభనేని రైల్వే మినిస్టర్ ను ప్రశ్న అడిగారు. చాలా కాలంగా ఈ ప్రాజెక్టు పెండింగ్ లో ఉందని, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 55 కిలోమీటర్ల ప్రయాణం, గంటన్నర సమయం ఆధా అవుతుందని వాస్తవమేనా అని అడిగారు. జవాబుగా మచిలీపట్నం టు రెపల్లె మధ్య ప్రస్తుతం విజయవాడ జంక్షన్ మార్గం ఉంది. మచిలీపట్నంటు గుడివాడ, విజయవాడ రైల్వే లైన్ రెట్టింపు పూర్తయింది. ఇది మచిలీపట్నం పోర్టుకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందన్నారు. మచిలీపట్నం టు రేపల్లె మధ్య ప్రత్యక్ష తక్కువ మార్గాన్ని అందించడానికి 45.30 కిలోమీటర్లు నూతన రైల్వే లైన్ నిర్మాణం కోస్ సర్వేను కూడా చేపట్టారని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ డి.పి.ఆర్ తయారీ చేయడానికి ఫీల్డ్ సర్వే జరుగుతుందన్నాని రైల్వే మంత్రి వైష్ణన్ తెలిపారు. ప్రాజెక్టు ఆమోధం వివిధ వాటాదారులతో సంప్రదింపులు, నీతి అయోగ్, ఆర్థిక మంత్రితశాఖ ఆమోదం మొదలైన అవసరం ప్రాజెక్టుల ఆమోదం నిరంతర డైనమిక్ ప్రక్రియ, ఖచ్చితమైనసమయం వివిధ వాటా దారుల అంచనా ఆమోదం పై ఆదారపడి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు భద్రతా పనుల కోసం బడ్జెట్ కేటాయింపు గణనీయంగా పెరిగింది. 2009 -14, సేఫ్టీ వర్కు, ట్రాక్ 363 కిలోమీటర్లుకు రూ 886 కోట్లు, తెలంగాణాతో సహా, 2025-26, రూ 9,417 కోట్లు, 2009 నుంచి2014, 363 కిలోమీటర్లు, 2014 నుంచి 25 వరకు 1,582 కిలోమీటర్లు, ఫోర్ టైమ్స్ పెరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 39 ప్రాజెక్టులుతోపాటు 12 నూతన లైన్లు, 27 డబ్లింగ్ కవరేజ్, మొత్తం పొడవు 4,498 కిలోమీటర్లు కాగా రూ. 70,231 కోట్లు ప్రాజెక్టుకు ఏపీకి మంజూరు అయినట్లు తెలిపారు. వీటిలో 1,179 కిలోమీటర్లు పొడవు పూర్తియిందని, 26,039 కోట్ల రూపాయల వ్యయం మార్చి 2025 నాటికి జరిగిందిని తెలిపారు. ప్రాజెక్టు ల పూర్తి సమయం భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వినియోగాల మార్పు వివిధ అధికారల నుండి శాసన బద్ధమైన క్లియరన్లు భౌగోళిక టోఫోగ్రాఫికల్ పరిస్థితులు, ప్రాంతంలో చట్టం శాంతి భద్రతల పరిస్థితి ప్రాజెక్ట్ సైట్ సంవత్సరానికి పనిచేసే నెలల సంఖ్య తదితర అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు.




## రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత సమయపాలనకే ప్రాధాన్యం

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తో కలిసి జిల్లా రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రతి రోజు ఫీల్డ్ లో మానిటరింగ్ చేసి, సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి అంశాల పై పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత గడువులో రిపోర్టులు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తరుచూ ఫీల్డ్ ఇన్స్పెక్షన్లు చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, పిజిఆర్ఎస్ పిటిషన్లు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వెరిఫికేషన్ చేసి నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు షేక్ అయిషా, రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఎడి సర్వే, సివిల్ సప్లై అధికారులు, జిల్లాలో గల తహసీల్దార్లు , కలక్టరేట్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తానిఖీ

**- హెూం మంత్రి అనిత**

**పాయకరావుపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలు నిర్వహించిన సమయంలో డాక్టర్ అందుబాటులో లేకపోవడం,డ్యూటీ కి వచ్చిన నర్స్ రిజిస్టర్ లో సంతకం పెట్టకపోవడం, యూనిఫాంలో లేకపోవడంతో వైద్యులు, సిబ్బంది పనితీరు పై మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్పటల్ లో వార్డులు,ల్యాబ్, మందులను పరిశీలించారు.ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు.హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో మరోసారి మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడిన మంత్రి తక్షణమే హాస్పటల్ డాక్టర్,సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ కోరవలసిందిగా మంత్రి అనిత ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పిశెట్టి



వెంకటేష్,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు,పల్లా విలియం కేరి,కంకిపాటి వెంకటేశ్వరరావు, ముంజులూరి దుర్గాప్రసాద్,ఆది రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న తహాశీల్దార్ పై విచారణ చేపట్టాలి..!

**దేవరాపల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలం లోని ముషిడిపల్లి రెవెన్యూ కె.యం.పాలెం గ్రామానికి చెందిన దళితుడు భూమిని కబ్జాకు పాల్పడుతున్న కబ్జాదారులకు దేవరాపల్లి తహశీల్దార్ లక్ష్మీదేవి కొమ్ముకాయడంపై జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని బాధితుడు కణితి అర్జునరావు ఒక ప్రకటనలో కోరారు. స్థానిక విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ దేవరాపల్లి మండలంలోని ముషిడిపల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 583/4 లో 0.72 సెంట్లు ప్రభుత్వ భూమికి అర్జునరావు తండ్రి కణితి దండేసుకు డి పట్టా మంజూరు చేశారు. నాటి నుండి నేటి వరకు తమ సాగు అనుభవంలో ఉందని అర్జునరావు తెలిపారు. బ్రతుకు తెరువు కోసం విశాఖపట్నంలో తన భార్యబిడ్డలతో జీవిస్తుండగా తన తండ్రి 2021 సంవత్సరం లో మరణించారని , అంతవరకు తను వ్యవసాయం చేసినట్లు చెప్పారు. పై భూమిని కబ్జా



చేయడానికి కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కబ్జా దారులైన 9మందిపై దేవరాపల్లి పోలీస్ వారు అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారని అర్జునరావు తెలిపారు. విచారణలో ఉండగా ఎస్ఐ సత్యనారాయణ , తహశీల్దార్ వారు కబ్జారాయులను భూమిలోకి అనుమతిస్తున్నారని, తనను మాత్రం అనుమతించకుండా వెళ్తే నాపై కేసులు పెడతామని ,ఇరువురు అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అర్జునరావు ఆవేదన వ్యక్తం చేశారు. నా భూమికి వారికి ఏ రకమైన సంబంధం లేని భూకబ్జాదారులని ఉసిగోల్పుతున్నారని ప్రస్తుతం ఆన్లైన్ 1బి, సాగు అనుభవంతో పాటు అన్నీ ఉన్న నన్ను బైండోవర్ పేరుతో తహశీల్దార్, ఎస్ఐ బెదిరిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. తనకు జరుగుతున్న అన్యాయంపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో విచారణ జరిపి నా కుటుంబానికి న్యాయం చేయాలని అర్జునరావు విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, రేషన్ కార్డుల అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా**

**- కార్పొరేట్ సంస్థల సి ఎస్ ఆర్ నిధులతో ఉచితంగా బ్యాటరీ వాహనాలు**

**- నర్సీపట్నంలో దివ్యాంగుల సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు హామీ**

**నర్సీపట్నం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేలా, వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. బుధవారం నర్సీపట్నంలో దివ్యాంగులతో జరిగిన సమావేశంలో ఆయన వారి సమస్యలను సావధానంగా విని, పరిష్కారంపై భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆయన అందరికీ శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో చర్చిస్తానని స్పీకర్ గారు హామీ ఇచ్చారు. వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న రిజర్వేషన్ కోటాను మరో 1-2 శాతం పెంచేలా సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. అలాగే అర్హులైన దివ్యాంగులకు 35 కేజీల బియ్యం వచ్చేలా 'అంత్యోదయ' ఏ ఏ వై రేషన్ కార్డుల మంజూరు అంశంపై సానుకూలంగా స్పందించారు. ఇది రాష్ట్ర స్థాయి అంశమని, త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. సుమారు రూ. 2 లక్షల విలువ చేసే ఆధునిక బ్యాటరీ (జాయ్ స్టిక్) వాహనాలను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్) నిధుల ద్వారా ఉచితంగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. విశాఖపట్నంలోని దాదాపు 30 పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి, సుమారు 60 మందికి పైగా ఈ వాహనాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అయితే, ఈ వాహనాలు నడిపేందుకు లబ్ధిదారులకు కనీస అవగాహన ఉండాలని, వారికి అవసరమైతే లైసెన్సులు కూడా ఇప్పిస్తామన్నారు. దివ్యాంగుల సంఘం భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించినట్లు తెలిపారు. అలాగే దివ్యాంగులు గ్రూపులుగా ఏర్పడితే బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించే బాధ్యత తనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం దివ్యాంగులు సుమారు వందమంది పాల్గొన్నారు.





## 'మన ఇళ్లు - మన గౌరవం'

**- ప్రభుత్వాలతో పని లేదు**

**పేదలందరికీ ఇళ్లే లక్ష్యం**

**అనకాపల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మన ఇళ్లు - మన గౌరవం' హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో అర్హులైన నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు స్థలం లేని వారికి స్థలం, స్థలం ఉండి ఇళ్లు కట్టుకునే స్తోమత లేని వారందరికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో వివిధ స్కీమ్ లను అందజేస్తుంది. అయినప్పటికి నాడు వైఎస్సార్ పార్టీ నాయకులు, నేడు కూటమి పార్టీ నాయకుల నడుమ సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నాటి జగన్ ప్రభుత్వంలో జగనన్న హౌసింగ్ కోసం పలువురు దరఖాస్తు చేసుకోగా ఫేజ్-1లో అందరికీ ఇళ్లు పట్టాలతో సహా మంజూరయ్యాయి. అలాగే ఫేజ-2లో 90 రోజుల్లో ఇళ్లు అనగా మరికొందరు ఉత్సాహంతో దరఖాస్తులు చేసారు కానీ నేటికీ వాళ్లకు ఇళ్లు లేవు పట్టాలు లేవు. ఈలోగా రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. మళ్లీ నిరుపేదలకు ఇళ్లు అనే అంశం తెరపైకి వచ్చింది. అయితే గత ప్రభుత్వంలో చేసిన దరఖాస్తులకు ఈ ప్రభుత్వం ఇళ్లు ఇస్తుందా? అన్నది ప్రజలను పట్టిపీడిస్తున్న సందేహం. వాస్తవంగా అయితే ఈ ప్రభుత్వమే కాదు గతంలో ఏ ప్రభుత్వం కూడా అలా ఇవ్వలేదని, పోని మళ్లీ దరఖాస్తు చేద్దామా అంటే చేయవచ్చో లేదో అని సందేహం ప్రజలను పట్టి పీడిస్తుంది. ఈ విషయాలపై ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో నేటి దినపత్రిక 'సూర్య ' వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చింది. సొంత ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలి.

**- తహశీల్దార్ ఆనందరావు**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మన ఇళ్లు - మన గౌరవం' హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో భాగంగా సొంతిళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ సోంతింటి కల నేరవేర్చనుందని, నేటివరకు సోంతిళ్లు లేని వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మండలంలోని నేటివరకు సుమారు 850 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని, ఆధార్, రేషన్ కార్డులతో ఆయా గ్రామ సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో నమోదైనా నేటి వరకు ఇంటి పట్టారాని



వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. గృహ నిర్మాణ స్కీమ్ దరఖాస్తులు మళ్లి చేయవద్దు.

**- హౌసింగ్ ఏఈ పింకీ**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా సొంత ఇంటి స్థలం ఉండి గృహ నిర్మాణం కోసం స్కీమ్ సదుపాయాన్ని ప్రభుత్వం కలుగజేస్తుందన్నారు. పట్టణ, రూరల్ ప్రాంతాల ఆధారంగా స్కీమ్ సౌకర్యం అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హాయాంలో దరఖాస్తు చేసుకున్న వాళ్లు మళ్లి దరఖాస్తు చేయనవసరం లేదని, మాకు వచ్చిన డరఖాస్తులు వరుస క్రమంగానే అమలు చేయటం జరుగుతుందన్నారు. ఆధార్, రేషన్ కార్డులతో గతంలో గృహ నిర్మాణం స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ మంజూరు జరుగుతుందన్నారు.




## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**సీతానగరం, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం ఐ ఈ ఆర్ టి శంకర రావు, రామలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు స్థానిక ఎమ్మార్సీఎస్ భవనంలో దివ్యాంగులకు నిర్వహించిన ఆటలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ఎంఈఓ 2 వెంకటరమణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పాలకొండ, భామిని, మేజర్ న్యూస్ :** బుధవారం భామిని మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్ల హెలిపేడ్, సమావేశ ప్రాంగణం తదితర ఏర్పాట్లు జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎస్పీ మాధవ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు డా.ఆర్ వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్తో కలసి పరిశీలించి సూచనలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సూచనలు అందజేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరం లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పలు సూచనలు అందించారు.

# సమస్య మీది.. పరిష్కారం మాది

### 15వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





**పార్వతీపురం, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మున్సిపాలిటీలో ఏ వార్డులో ఏ సమస్య ఉన్నా మీ సమస్యకు పరిష్కారం నేను చూపిస్తాను అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రజలకు హామీ ఇచ్చారు. వార్డుల పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం పట్టణంలోని 15 వార్డులో ఆయన విస్తృత పర్యటన చేశారు. వార్డులోని పలు వీధుల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో పూడికలు తీయించాలని, నూతనంగా సిసి రోడ్లు, కాలువలు నిర్మించాలని, విద్యుత్ స్తంభాలు వేయించాలని, పింఛన్లు, ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజలు కోరగా, ఆయన తక్షణమే స్పందించారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే కాలువలో పూడికలు తీయించారు. అలాగే విద్యుత్ సమస్యలు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. అలాగే కాలువలు, రోడ్లు త్వరలోనే వేయించడం జరుగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. అర్హులకు పింఛన్లు, ఇల్లు, స్థలాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి వార్డులో సమస్యను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు శుభ్రత పాటించి ఇళ్లల్లో ఉన్న చెత్తను ప్రతిరోజు వార్డుల్లోకి వస్తున్న పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని, కాలువల్లో వేయరాదని అన్నారు. ఇది ఎలా ఉండగా మంగళవారం సాయంత్రం 18 వ వార్డు పర్యటనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టారు. 18వ వార్డులో కాలువల్లో పూడికలు తీయించారు, బోరు బాగు చేయించారు,దీంతో 18వ వార్డు ప్రజలు హార్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపాలిటీ అధికారులు, కౌన్సిలర్స్, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ పోలమాంబ ఆలయంలో వేలం పాటలు నిర్వహణ



### గత ఏడాది కంటే పెరిగిన వేలం పాటల ఆదాయం



**మక్కువ, డిసెంబర్ 3, (మేజర్ న్యూస్) :** రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన శ్రీ పోలమాంబ అమ్మవారి 2025 - 2026 సంవత్సరం జాతర సందర్భంగా బుధవారము నాడు వివిధ రకాల కి సంబంధించి టెండర్ కం బహిరంగ వేలంపాట శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడిలో నిర్వహించారు. ఈ వేలం పాట ద్వారా గత ఏడాది కంటే , ఈ ఏడాది ఆదాయం గణనీయంగా పెరిగింది. చీరలు, రవికలు కు గత ఏడాది నాలుగు లక్షల ఐదు వేల రూపాయలు రాగా, ఈ ఏడాది నాలుగు లక్షల ఆదాయం వచ్చింది. గత ఏడాది కంటే ఈ ఏడాది 35 వేలు రూపాయలు పెరిగినది. కొబ్బరి ముక్కలు నిమిత్తం గత ఏడాది ఐదు లక్షల 51 వెయి రాగా, ఈ ఏడాది ఆరు లక్షల ఒక వెయ్యి రూపాయలు ఆదాయం వచ్చింది. తలనీలాలు ద్వారా గత ఏడాది మూడు లక్షల, 37వేల, 600 రూపాయలు ఆదాయం రాగా, ఈ ఏడాది మూడు లక్షల 42 వేల రూపాయలు ఆదాయం వచ్చింది. గత ఏడాది కంటే ఈ ఏడాది నాలుగు వేల నాలుగు వందల రూపాయలు పెరిగినది.

అమ్మవారి లామినేషన్ ఫోటోలు, వనం గుడి వద్ద దీపాలు పెట్టుకొనే హక్కునకు పాటదారులు ఎవరూ పాడనందున వాయిదా వేయడమైనదని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తనిఖీదారు ఎన్ రాజ కుమారి, ఆలయ చైర్మన్ నైధాన చిన్న తిరుపతి, సర్పంచ్ వేదుళ్ళ సింహాచలమమ్మ , ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు , ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ , ధర్మకర్తల మండలి సభ్యులు గొల్లపల్లి లలిత కుమారి, గోట్టాపు భవాని, వంజరాపు రాము, సోనాయిల సత్యమ్మ, అక్యాన సింహాచలం మాజీ చైర్మన్ వసంతల భాస్కరరావు, గంజి కాశి నాయుడు, ఆలయ రివున్నాయులు అక్యాన నర్సింగరావు, ఆలయ ఆశాదీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం గ్రామ వ్యవసాయ అభివృద్ధి ప్రణాళిక



**పాచిపెంట, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** ఆరు రోజులు పాటు నిర్వహించిన రైతన్న మీకోసం సర్వేలో అంశాలను అనుసరించి రైతులు, శాస్త్రవేత్తలు, గ్రామైక్య సంఘాలు, వ్యవసాయ అధికారులు కలిసి గ్రామ వ్యవసాయ అభివృద్ధి ప్రణాళిక తయారుచేసి తద్వారా రైతు అభివృద్ధికి పాటుపడాలని సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో పాంచాలి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం వర్క్ షాప్ లో మాట్లాడుతూ రైతులు ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచుకోవాలని అన్నారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియా వాడాలని పంటల మార్పిడి చిరుధాన్యాల సాగు పెంచాలని భూమి ఆరోగ్యం కోసం నవధాన్యాలు చల్లాలని అన్నారు. నిరంతరం నేల పచ్చని పంటలతో కప్పి ఉండేటట్లుగా చూడాలని అప్పుడే నేలలో సారం నిలకడగా ఉంటుందని తెలిపారు. ప్రతి రైతు కనీస అవసరాల కోసం అయినా ప్రకృతి వ్యవసాయాన్ని చేయాలని కోరారు. డ్రోన్లను వినియోగించుకుని మందులు పిచికారి చేసుకోవడం ద్వారా ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. అమ్మ వలస, కర్రీవలస గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమాలలో పాల్గొన్న ప్రకృతి సేద్య రీజనల్ కోఆర్డినేటర్ కే ప్రకాష్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పలు పంటల విధానాన్ని పాటించాలని వరి పంట తర్వాత వేసే అపరాలలో కేవలం అపరాలు మాత్రమే కాకుండా కూరగాయలు, ఆకుకూరలు వంటి 7 లేదా 8 రకాలు కలిపి చల్లుకుంటే ప్రధానపంట కోతకు వచ్చిన తర్వాత కూడా అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. వేసవిలో కూడా ఎన్ని ఎక్కువ రకాలు వీలైతే అన్ని రకాల విత్తనాలను చల్లుకుని నేల అంతా పూర్తిగా వేడి ఎండకు గురికాకుండా ఏదో ఒక పంటతో 365 రోజులు కప్పి ఉండేటట్లుగా చూసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య రీజనల్ ట్రైనింగ్ అధికారి హేమ సుందర్, జిల్లా ప్రాజెక్ట్ అధికారి శ్రావణ్ కుమార్ నాయుడు, వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు గ్రామ వ్యవసాయ సహాయకులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్లకు న్యాయం చెయ్యండి!



**సీతానగరం. డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** మండలం, పెదంకలాం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు తగు న్యాయం చేయాలని గ్రీన్ అంబాసిడర్ జిల్లా అధ్యక్షులు జలుమూరు గౌరు, సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణలు ఎంపీడీవో ఎస్ వి ఎన్ ప్రసాద్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వాళ్ళు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఇంటింటి చెత్త సేకరణ, జంగిల్ క్లియరెన్స్ కాలువల పూడికతీయడం లాంటి పనులు నేటి వరకు చేస్తున్న చింతాడ వెంకటి, చింతాడ పైడయ్య . చింతాడ చిన పైడియ్య లకు 17 నెలలుగా వేతనాలు చెల్లించలేదు, మా జీతాలు ఇప్పించండి అని ఎంపీడీవోకి మా సమస్యను పరిష్కరించండి అంటూ వినతిపత్రం అందిస్తే స్థానిక సచివాలయం అధికారులు మిమ్మల్ని విధిలోనించి ఎప్పుడో తొలగించినట్లు తెలియజేశారని నిరక్ష్య రాసులు, నిరుపేద దళితులు, బయట పనులుకు పోలేక సేవలందిస్తున్న ఇప్పటి వరకు కార్మికులకు బకాయి జీతాలు పూర్తిగా చెల్లించలేదు, ఎటువంటి నోటీసులు కూడా ఇవ్వలేదని, ఇప్పుడేమో మిమ్మల్ని ఎప్పుడో తొలగించామని పంచాయతీ కార్యదర్శి చావు కబురు సల్లగా చెబుతున్నారని ఉన్న ఫలానా అర్ధాంతరంగా కార్మికులను తొలగించి రోడ్డున పడేస్తే,ఇప్పుడు ఎక్కడికి పోగలరని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన తరపున హెచ్చరించారు.

# కొరపాంలో రైతన్న మీకోసం కార్యక్రమం



**సరుబుజ్జిలి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం కొరపాం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను గురించి వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు రెండు విడతల్లో 14000 చొప్పున జమ చేయడం జరిగిందని తెలిపారు. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యత ఈ ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు.గ్రామస్థాయిలో జరుగుతున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో అవగాహన చేపడుతున్నామని అన్నారు. రైతులకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు, పంచ సూత్రాలు విధానాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు సీజన్లో పురుగుమందులు వినియోగం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించడం, తక్కువ ఎరువులు వినియోగం వల్ల లాభాలు, సేంద్రీయ విధానం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో ఏ స్థాయిలో డిమాండ్ ఉన్నదనేది వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపాన సత్తిరాజు, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# మాధురి మానవత్వం



**టెక్కలి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** బిగ్ బాస్ రియాల్టీ షోలో తనకు వచ్చిన పారితోషికాన్ని బ్రెయిన్ హెమరేజ్ పేషంట్ కు మాధురి అందజేశారు. దువ్వాడ శ్రీను అనుచరుడు లక్ష్మీనారాయణ ఇటీవల బ్రెయిన్ హెమరేజ్ గురయ్యాడు. అతనికి వైద్యం నిమిత్తం రూ.30 వేలు, కిరాణా షాపు నిర్వ హణకు రూ.50 వేలను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మాధురి అసుపత్రికి వెళ్లి అందజేశారు.

## భవితా కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మెరుగైన సేవలు




**ఆమదాలవలస, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మెరుగైన సేవలను అందజేయడం జరుగుతుందని ఎంఈఓ రాములు తెలిపారు. ఆమదాలవలస ఎంఆర్సి వద్ద బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల పిల్లలకు ప్రభుత్వాలు కల్పిస్తున్నటువంటి చట్టాలపై అవగాహన కలిగించుకొని వారికి అందాల్సిన సౌకర్యాలు అందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజము ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రంలో చేర్పించి, భవితా కేంద్రంలో ఇస్తున్నటువంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 టి. రాజు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లల కోసం సమగ్ర శిక్ష ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, వాటిని వినియోగించుకోవాలన్నారు. వారి జీవితంలో అత్యున్నత స్థానానికి వెళ్లేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి పారా ఒలింపిక్స్ లో విజేతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు పూజారి శ్రీధర్, పి.ముత్యాలరావు, స్పెషల్ ఎడ్యుకేటర్ రామచంద్ర, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు రమణమ్మ, భారతి పాల్గొన్నారు.

## అసాధారణ విభిన్నతే ప్రత్యేక గుర్తింపు

: మెప్మా పి డి వెంకటరావు



**శ్రీకాకుళం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** అసాధారణ ప్రతిభ కలిగిన వారే విభిన్న ప్రతిభావంతులని మెప్మా పి.డి ఎస్.వెంకటరావు అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీసీఆర్సీలో మెప్మా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతు విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల మాదిరిగా వికలాంగుల సంఘాలు ఏర్పాటుచేసి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు చెప్పారు. అంగవైకల్యాన్ని ఎదురొడ్డి ఆత్మస్థైర్యంతో జీవితంలో ఉన్నతస్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సుహృద్భావంతో విభిన్న ప్రతిభావంతుల మనోవికాసానికి నైతిక భాధ్యతగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా సంఘాలలో ఉండి జీవనోపాధులు ఏర్పాటుచేసుకున్న వారిని సత్కరించారు. అర్హత కలిగిన సంఘాలకు బ్యాంకు ఋణ మంజూరు పత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో మెప్మా సాంకేతిక నిపుణులు బి.రామారావు, శ్రీనిధి పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షులు వి.వెంకటలక్ష్మి, సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## పీఎంజే జ్యువెలర్స్ సందర్శించిన ఎమ్మెల్యే కొనసాల



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** పట్టణం మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన పిఎంజె జువెలరీస్ వారి 43వ బ్రాంచ్ ప్రారంభోత్సవ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి కి కనకాపురి అని పేరు ఉండేదని ఆ పేరు ఇప్పుడు సార్థకం అవుతుందని, అప్పట్లో బంగారం ఉంటే అనకాపల్లి ఉండేదని, అలాగే నాతో ఎంతో అనుబంధం ఉన్న సినీ నటుడు కృష్ణ గారి మనవరాలు అంబాసిడర్ గా ఉన్న పి ఎం జెజువెలరీస్ అనకాపల్లి కేంద్రంగా ఏర్పాటు చేయడం ఆహ్వానించతగ్గ విషయమని , క్వాలిటీ బంగార ఆభరణాలు, క్వాలిటీ డైమండ్స్ కొనుగోలుదారుడు కి నమ్మకం నిలబెట్టే విధంగా ఉంటూ ఇలాంటి షోరూంలు మరిన్ని ఓపెన్ చేయాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో వికలాంగులకు పరికరాలు పంపిణీ



**పరవాడ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** సింహాద్రి ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులతో మానసిక వికలాంగులకు అంగవైకల్యం గల వారికి వివిధ రకాల వస్తువులను బుధవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా సింహాద్రి అధికారులు మాట్లాడుతూ తమ సంస్థ గ్రామాల అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలులో ముందుంటుందని అన్నారు. వికలాంగులకు పరికరాలు అందించిన ఎన్టిపిసి యాజమాన్యాన్ని పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని రామ కోరుతున్నామని పలువురు అన్నారు.

## సచివాలయాల ద్వారా ప్రజలందరికీ మెరుగైన సేవలు



**ఆమదాలవలస, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** సచివాలయాల ద్వారా సత్వర సేవలు అందజేయాలని డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ తెలియజేశారు. ఆమదాలవలస మండలం సైలాడ గ్రామ సచివాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులు, ప్రజలకు అందజేస్తున్న సేవలను పరిశీలించారు. సిబ్బంది విధి నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ, సేవలు అందజేయాలని సూచించారు. సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లే సమయంలో మూమెంట్ రిజిస్టర్ లో వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో పంచాయతీ కార్యదర్శులు బగాది నాగరాజు, కనకమహాలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా ఆరోగ్య అవగాహన..



**శ్రీకాకుళం, డిశంబరు 3, మేజర్‌న్యూస్:** క్రీడల ద్వారా ఆరోగ్య అవగాహనను పెంచడం ద్వారా శారీరక దారుఢ్యాం మెరుగుపడుతుందని భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ మేర యువ భారత్ డిడి కె. వెంకట్ ఉజ్వల్ పేర్కొన్నారు. బుధవారం కోడి రామ్మూర్తి స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువజన సర్వీసులు శాఖ సెట్రశ్రీ సిఈఓ సి.ఇ.ఒ వి.వి.అప్పలనాయుడు పాల్గొని క్రీడా పోటీలు ప్రారంభించారు. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కె.సుధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, సామర్థ్యాలను మెరుగుపరచుకుంటూ విజయ బావుటాను ఎగురవేయాలన్నారు. క్రీడా పోటీలు అంటే శారీరక శ్రమ, నైపుణ్యాలు కలిగిన వ్యవస్థీకృత పోటీలు వినోదాన్ని అందిస్తాయని, క్రీడాకారులకు ఆనందాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇవి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, జట్టు స్ఫూర్తిని పెంపొందిచడానికి, క్రమశిక్షణ నేర్పడానికి ముఖ్యమైనవన్నారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టరు కె.వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ మందస, కోటబొమ్మాళి, నరసన్నపేట, గార (శ్రీకాకుళం) బ్లాక్స్ యందు కోకో (మహిళలు), వాలీబాల్, (పురుషులు) బ్యాడ్మింటన్ (ఆడ, మగ), అథ్లెటిక్స్(ఆడ, మగ), నిర్వహించి బ్లాక్ లెవల్ గెలుపొందిన వారు బుధవారం జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారని, క్రీడల ద్వారా ఆరోగ్య అవగాహనను పెంచడం, శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని చెప్పారు. క్రీడలు కండరాలను బలోపేతం చేస్తాయని, రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. శరీరానికి మంచి శారీరక ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు. జిల్లా క్రీడాకారి అభివృద్ధి అధికారి ఎ.మహేష్ బాబు మాట్లాడుతూ క్రీడలు ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను మెరుగుపరుస్తాయని, మానసిక ఆనందాన్ని పెంచుతాయని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు అతిథులుచే బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎన్.నారాయణరావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్, మేరా యువ భారత్ గణంకాధికారి, కార్యక్రమ సహాయకులు డి.శ్రీనివాసరావు, క్రీడా కోచ్ లు మణి, సింహాచలం, హరి, మేరా యువ భారత్ వాలంటీర్స్ అరుగుల దిలీప్ కుమార్, మట్ట ప్రియాంక, మౌనిక, కొయ్యాన మధు, బాలాజీ, యూత్ లీడర్స్ గుజ్జల ఉమామహేశ్వరరావు, రౌతు సుమతి, మోహనరావు క్రీడాకారులు, యువతీయువకులు ఉత్సాహంగా పాల్గన్నారు.

## ఇంటింటికి రక్త నమూనాలు సేకరించిన వైద్య సిబ్బంది

**సంతబొమ్మాళి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో తాళ్లవలస గ్రామంలో దండు గోపాలపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి రక్త నమూనాలను సేకరించారు. ఆ గ్రామంలో డయేరియా సోకి ఒకరు మృతిచెందగా, మరో ఎనిమిది మంది చికిత్స పొందుతున్న సంగతి



పాటకులకు తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు , జిల్లాకలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ మంగళవారం గ్రామంలో పర్యటించి ప్రతి ఒక్కరి నుంచి రక్తనామోనాల సేకరించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు రక్త నమోనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. అలాగే బుధవారం కొత్త డయేరియా కేసులు రాలేదని వైద్యాధికారి తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాసరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ వర్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక పిల్లలపై శ్రద్ధ

### - బెహరా కేంద్రంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి



**శ్రీకాకుళం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్ఎస్ఏ ఛైర్మన్ కార్యదర్శి కే హరిబాబు సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) అంతర్జాతీయ అంగవైకల్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, బుధవారం పట్టణంలో గల బెహరా మనోవికాస్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ వారి సమస్యలు అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సందర్శనలో భాగంగా హరిబాబు కేంద్రంలోని చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులతో మాట్లాడి, కేంద్రం ఎదుర్కొంటున్న సమస్యలు, లోటు పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లలపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి. ఇంద్రప్రసాద్, సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అబాకస్ లో విజ్ఞాన్ విద్యార్థి ప్రతిభ



**నరసన్నపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం పసారు వీధి లోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో నాలుగువ తరగతి చదువుతున్న విద్యార్థి ముండూరు తనూజ్ జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. విశ్వం ఎడ్యూ టెక్ వారు బుధవారం నిర్వహించిన అబాకస్ పోటీలలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని హెచ్ఎం బాడాన నారాయణరావు తెలియజేశారు. తనూజ్ కు అబాకస్ శిక్షణను ఉపాధ్యాయిని అడపా చిన్నారి అందించారు. విద్యార్థి ప్రదర్శించిన ప్రతిభకు పాఠశాల యాజమాన్య ప్రతినిధులు బాడాన నారాయణరావు, పంగ సత్యం, ఇప్పిలి జగన్నాథ రావు, కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్ అభినందించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జరిమానా

**మెలియాపుట్టి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లో నలుగురిపై కేసు నమోదు చేశారు. టెక్కలి కోర్టులో మేజిస్ట్రేట్ మాధురి చెరో వ్యక్తికి రూ. 10,000ల జరిమానా విధించారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఐదుగురికి చెరో రూ. 1,000ల జరిమానా విధించినట్లు



మెళియాపుట్టి ఎస్ఐ రమేష్ బాబు బుధవారం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తీసుకుం టామని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మద్యం సేవించి పట్టుబడితే వారిపై కేసు నమోదు జరుగుతుందన్నారు.

## నిరు పేదలకు రేషన్ కార్డులు అందజేత



**కొత్తూరు, డిశంబర్ 03, మేజర్ న్యూస్:** కొత్తూరు మండల ఒంద్రుజోల గ్రామ నివాసి యం పీ హెచ్ డవలపర్స్ అధినేత బామిడి రాజు కృషి మేరకు , రేషన్ కార్డులు లేని వారికి ఆయన అనుచరులు రేషన్ కార్ధులు అందజేశారు. ఒంద్రుజోల గ్రామాసనికి చెందిన కోరన్న లక్ష్మి ఆమె భర్తతో పలు సమస్యలు వలన భర్త తో గత పది సంవత్సరాలనుండి దూరంగా ఉంటుంది. ఈమె రేషన్ కార్డు లేనందు వల్ల ప్రభుత్వం అమలు చేసున్న సంక్షేమ పతకాలు అందడం లేదు పిల్లలు తో బ్రతకడం చాలా ఇబ్బందులు పడుతోంది. ఈ విషయం రాజువద్ద తనగోడు వెళ్ళదీసుకోవడం తో ఆయన సూచనలు మేరకు గ్రామపెద్దలు రేషన్ కార్డు అంద జేశారు. ఈవిధంగా గ్రామంలో రేషన్ కార్డులు లేని ఐదు కుటుంబాల వారికి గ్రామ పెద్దలు కార్డులు అందజేశారు. గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం లో బామిడి సుందరరావు, నిమ్మగడ్డ కోటేశ్వరరావు ,రేషన్ డీలర్ జన్ని సంతోష్, శంకరరావు, ముద్దాడ సుందరరావు, కోర్నాన అమల నాయుడు, సత్యం సేనాపతి సూర్యనారాయణ, పప్పు రాము, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్

**శ్రీకాకుళం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం శ్రీకాకుళం జిల్లాలోని నాలుగు యూనిట్లు అనగా కలెక్టరేట్ యూనిట్, శ్రీకాకుళం డివిజన్ యూనిట్, టెక్కలి డివిజన్ యూనిట్, పలాస డివిజన్ యూనిట్ల గాను 3 సంవత్సరాల కాల పరిమితి ముగిసినందున 2025 – 2028 సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గం ఎన్నిక జరుపుకోవడానికి గాను ఎన్నికల నోటఫికేషన్ బుధవారం (03.12.2025 )న విడుదల చేశారు.

## ఐదు లక్షల యూనిట్ల విక్రయాలు దాటిన స్కోడా ఆటో ఇండియా

**విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** భారతదేశంలో విక్రయాల వృద్ధిని కొనసాగిస్తున్న స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో ప్రవేశించిన తర్వాత 5 లక్షల యూనిట్‌ల విక్రయాలను మార్క్‌ను దాటింది. సిల్వర్ జూబ్లీలో, నెలవారీగా, త్రైమాసికంగా, వార్షికంగా ఎన్నో మైలురాళ్లను ఇప్పటికే చేరుకుంది. ఇక 2025 నవంబర్‌లో, దేశంలో మొత్తంగా 5,491 యూనిట్‌లను బ్రాండ్ విక్రయించి, గతేడాది ఇదే నెలతో పోలిస్తే 90 శాతం ఇయర్ ఆన్ ఇయర్ వృద్ధిని రికార్డ్ చేసిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా మాట్లాడుతూ అన్నారు. విస్తరిస్తున్న నెట్‌వర్క్, మా విలువ ఆధారిత ఆఫర్‌లు, ఇంకా మా విస్తృత ప్రోడక్ట్ పోర్ట్‌ఫోలియో మా 5 లక్షల విక్రయాల లక్ష్యాన్ని, ప్రతి నెలా మా స్థిరమైన విక్రయాల వృద్ధిని పెంచాయి. మా ప్రోడక్ట్‌లతో పాటు, కస్టమర్‌లకు, అభిమానులకు మరింత దగ్గరవడం ద్వారా ఈ వృద్ధిని ఇలాగే కొనసాగిస్తామన్నారు. సేడాన్ వైభవము భారతదేశంలో స్కోడా ఆటో పటిష్టమైన సెడాన్ వైభవంతో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. 130 సంవత్సరాల అంతర్జాతీయ వారసత్వం, భారతదేశంలో 25 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆక్టావియా ఈ బ్రాండ్‌కు గొప్ప వైభవాన్ని తీసుకొచ్చిందన్నారు. తమ 25వ ఏడాదిలో ఈ బ్రాండ్ సాధించిన ముఖ్య మైలురాళ్లలో .



# అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలకు గీతాంజలి విద్యార్థులు...



**నరసన్నపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని గీతాంజలి స్కూల్ విద్యార్థులు అబాకస్ జిల్లాస్థాయి పోటీలలో ప్రభంజనం సృష్టించారు. విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ సంస్థ వారు నరసన్నపేట శివారు ఓ ప్రైవేటు కల్యాణ మండపం లో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో గీతాంజలి స్కూల్ విద్యార్థులు నేతింటి యక్షిత 5 వ తరగతి ఛాంపియన్ ( 1st ప్రైజ్ ) టెంకాల శ్రీవంత్ 5 వ తరగతి బెస్ట్ పెరఫార్మర్ ( 2nd ప్రైజ్ ) అబాకస్ సీనియర్ లెవెల్-4 లో బహుమతులు గెలుపొందారు. 29 మండలాలు నుండి 44 పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా కరస్పాండెంట్ ఆర్. శ్రీనివాస రావు, గౌరవ అధ్యక్షులు కె. వి. శివ ప్రసాద్, ప్రిన్సిపాల్ కె. కోటిబాబు, ఎ. ఎం. కె. శాస్త్రి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు.

## రైతన్న మీకోసం వర్క్ షాప్ లో పాల్గొన్న లోతుగెడ్డ



**కొత్తూరు, డిశంబర్ 03, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న రైతన్న మీకోసం వర్క్ షాప్ లోముఖ్యఅతిధి గా మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులునూతన వ్యవసాయ పద్ధతులు అనుసరించి సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని, పలు సూచనలు చేశారు.ప్రభుత్వం సరఫరా చేస్తున్న సబ్సిడీ విత్తనాలు,నీటినిల్వల పైపులు, డ్రోన్ ల వినియోగం పై వివరించారు. గిట్టుబాటు ధర కోసం, ధాన్యం లో ఎంత నీటిశాతం ఉండాలో రైతులకు అవగాహన ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం సబ్సిడీ తో కూడిన పలు పథకాలు,అమలు చేస్తుందని అన్నారు. ఆ తర్వాత రైతుల వద్దనుండి రైస్ మిల్లులకు వెళ్లే ధాన్యం ట్రాక్టర్ కు కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రసారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ బి రాజగోపాల్, మండల వ్యవసాయాధికారి యస్ స్వర్ణలత, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ప్రజాదర్భార్ కు 150 వినతులు

**నక్కపల్లి, డిశంబర్ 03, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హెూమ్ మంత్రి పాయకరావుపేట శాసన సభ్యులు వంగలపూడి అనిత క్యాంప్ కార్యాలయం వద్ద ప్రజాదర్భార్ నిర్వహించారు. బుధవారం నియోజకవర్గం నలుమూలల నుండి 150 వినతలు ప్రజలు నుండి హెూం మంత్రి అనిత స్వీక రించారు.ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు



తెలుసుకున్న హెూంమంత్రి,కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కా రించారు.మరికొన్ని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేసించారు.ప్రజా దర్భార్ కుపాయకరావుపేట,నక్కపల్లి,యస్ రాయవరం,కోటఉరట్ల మండలాల అధికారులు హాజరు అయ్యారు.

# ఆలయాలకు ధూప, దీప నైవేద్యాలకు పథకం వర్తింపు

**ఆమదాలవలస, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండల పరిధిలో మూడు దేవాలయాలకు ధూప, దీప నైవేద్య పథకానికి ఎంపికైనట్లు ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి బుధవారం తెలియజేశారు. మండలంలో జీకే వలస గ్రామంలో సీతారామ స్వామి దేవాలయం, మునగవలస గ్రామంలో గల సుందర మల్లికార్జున స్వామి దేవాలయం, కొర్లకోట గ్రామంలో గల శ్యామలాంబ



దేవాలయం ఎంపికైనట్లు తెలిపారు. ఒక్కో దేవాలయానికి నెలకు రూ. 10 వేలు చెప్పున నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని నేరుగా ఆలయ అర్చకుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారని చెప్పారు. ఈ పథకానికి అర్హత కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రభుత్వ ధ్యేయం



**మెలియాపుట్టి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పిఎసిఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలం వసుంధర గ్రామంలో రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు లాభసాటి చేకూరేందుకు పంచ సూత్రాలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతున్నదని అన్నారు. అలాగే ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. మెలియాపుట్టిలో తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో, పట్టుపురములో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వర్క్ షాప్ లు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను రాజులుగా చేయడమే లక్ష్యముగా వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులతో రైతుల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతుల అన్నదాత సుఖీభవ పథకము ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. అలాగే రైతులకు విత్తనాలు అందించడంతోపాటు ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులు ఖాతాలో సొమ్ములు జమ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు పాటించి రైతులు పంటలు పండించి అధిక లాభాలు పొందాలన్నారు. ఆయా గ్రామాల సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు, సచివాల సిబ్బంది ,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**కొత్తూరు, డిశంబర్ 03, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల భవిత కేంద్రం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేశం పార్టీ నేత మండల వైస్ ప్రసిడెంట్ యల్ తులసీ వర ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ దివ్యాంగులు దైవ స్వరూపులని, వారి సేవ బాధ్యత కాదని అదృష్టమన్నారు.ఇటీవల జిల్లా స్థాయి లో జరిగిన క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యల్ తులసీ వరప్రసాదరావు, యంపిపి సవర సావిత్రి ఇంచార్జి యంపిడిఓ బి వి యస్ ప్రసాదరావు (రాంబాబు) వడమ శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మండల యుటిఎఫ్ నూతన కమిటీ..



**నరసన్నపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల యూటీఎఫ్ అధ్యక్షునిగా నక్క అప్పయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్ జగదీశ్వర్ రావు లు ఎన్నిక అయ్యారు. నరసన్నపేట మండలం కౌన్సిల్ సమావేశాలు గవర్నమెంట్ హై స్కూల్ నరసన్నపేటలో జరిగాయి ఎన్నికల అధికారిగా జిల్లా గౌరవాధ్యక్షుడు కోరాడ వైకుంఠరావు ఎన్నికల పరిశీలకునిగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి హాజరుకాగా గత సంవత్సర కాలంలో మండలంలో చేసిన పలు కార్యక్రమాలపై చర్చించడమైనది ప్రభుత్వ విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వర్క్ బుక్కుల నుంచి పరీక్ష పుస్తకాల నుండి విముక్తి కలిగించాలని ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీరామమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ఉద్యోగులుకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని పిఆర్సి సమయం దాటి మూడు సంవత్సరాల కావస్తున్నదని వెంటనే పిఆర్సి కమిటీని వేయాలని కోరారు అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యారంగం సంస్కరణలకు ఆలయంగా తయారైందని చదువు చెప్పడం కంటే ఇతర వర్క్ లకే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వడం జరుగుతుందని దీని నుంచి విముక్తి కలిగించాలని కోరారు ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించగా గౌరవాధ్యక్షునిగా ఏఆర్ఆర్ భూషణ్ రావు,అధ్యక్షులుగా నక్క అప్పయ్య, సహాధ్యక్షులుగా పి తిరుమల రావు బి విశాలాక్షి ప్రధాన కార్యదర్శిగా ఆర్ జగదీశ్వరరావు కోశాధికారిగా పి కృష్ణారావుతోపాటు బి.తవుడు, కె. ఆదినారాయణ టి సుధీర్, పి.సత్యనారాయణ జే రమేష్ వి మన్మధరావు ఐ రామారావు కె రఘు పి రమేష్ ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన కమిటీ ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్ అప్పలనాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్ దమయంతి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు

## విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి...




**నరసన్నపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారి అభివృద్ధికి, వారి పనులు వారు నిర్వహించేందుకు అవసరమైన విద్యా శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం అందజేస్తుందని మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు అన్నారు. విభిన్న ప్రతిభావంతులైన వీరిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. భవిత కేంద్రంలోని విద్యార్థులకు సందర్భంగా సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, ఐ ఈ అర్ టి టీచర్స్, ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొణతాల చేతుల మీదుగా గౌరీ పి.ఎ.సి.ఎస్ ప్రమాణ స్వీకార మహోత్సవం



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** 1958 సంవత్సరంలో స్వర్గీయ వివి రమణ గారు స్థాపించిన శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్) అనకాపల్లి రింగ్ రోడ్లో గల పెంటకోట కన్వెన్షన్ లో ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా వివి రమణ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు వారింటికి చేరాలని ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానం ఇచ్చారో ఆ వాగ్దానాలన్నీ నిలబెట్టుకునేటువంటి కార్యక్రమములో భాగంగా సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ రోజు సహకార బ్యాంకు కూడా సుమారు 20.17 కోట్లు టర్న్ అవర్, షేర్ హోల్డర్లు 6732 మంది , షేర్ ధనం 56.74 లక్షల, 2067 మంది రుణాలు గాను 27.89 కోట్లు, బంగారు రుణాలు 23 కోట్లు, వ్యవసాయ రుణాలు 5 కోట్లు, రూపాయలు, పెట్టుబడులు 2 కోట్లు, ఎఫ్ డి ఆర్ డి, సి టి డిరూపంలో 39.38 కోట్లు , నిధులు మంజూరు 27.89 లక్షలు, కాకుండా 2020 - 25 సంవత్సరం గాను 1.48 కోట్లు రూపాయలతో లాభంలో ఉన్నది అన్నారు. ఎప్పుడూ కూడా సహకార బ్యాంకుని మనం కాపాడుకోవాలని అవసరం ఎంతైనా ఉందంటూ, ఇది మన బ్యాంకు, ఇది ప్రైవేటు వ్యక్తుల బ్యాంకు కాదు, వడ్డీల కోసం లాభాల కోసం నడిపే బ్యాంక్ కాదు, ప్రజల క్షేమం గురించి ప్రజలు మేలు జరగడం కోసం వ్యవసాయలు చక్కగా చేసుకోవడానికి వ్యవసాయ మీద వచ్చే ఆదాయం ద్వారా ఆ కుటుంబాలు నిలబడ్డానికి స్థాపించినటువంటి బ్యాంకు అని అన్నారు. ఇప్పుడు ఈ అధ్యక్షులు హయాంలో 75 కోట్లు టర్నోవర్ ఉన్నటువంటి బ్యాంకు టర్నోవర్ సుమారు 120 కోట్ల వరకు తీసుకువెళ్లే అవసరం ఉందని సూచన చేశారు. అలాగే దీంతో పాటు కొత్తరకం వ్యాపారం చేయాల్సిన అవసరం ఉందంటూ వ్యవసాయ రుణాలు కాకుండా వ్యవసాయానికి ఉపయోగపడే పని ముట్లపై, యంత్రాలపై రుణాలు ఇస్తే బాగుంటుందని ఈ రుణాలు. రైతు నిలబడాలంటే ఆదాయం పెరగాలి ఆదాయం పెరగాలంటే వ్యవసాయ మీద పెట్టుబడి తగ్గాలని వ్యవసాయ యంత్రాల ద్వారా పెట్టుబడి తగ్గి లాభం చేకూరుతుందని రైతుకు ఆదాయం పెరిగితే సహకార బ్యాంకులు బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు , ఏపీయూఎఫ్ఐ డిసి చైర్మన్ శ్రీ పీలా గోవింద సత్యనారాయణ గారు, డిసిసిబి చైర్మన్ మరియు జనసేన పార్టీ పిఎసి కోన తాతారావు , గవర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ల సురేంద్ర , డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ , బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , గొంతిన తెలుగుదేశం పార్టీ కసింకోట మండల అధ్యక్షులు శ్రీ గొంతిన శ్రీనివాసరావు , అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ , కర్రీ సత్యనారాయణ , జనసేన. బిజెపి. టిడిపి కూటమిసభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## శబరిమలలో దీక్ష పూర్తి చేసిన స్వాములు



**సరుబుజ్జిలి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆమదాలవలసకు చెందిన అయ్యప్ప స్వాములు 41 మండల దీక్ష పూర్తిచేసుకుని ఇరుముడి కట్టుకొని కేరళలో ఉన్న శబరిమలలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామిని బుధవారం దర్శించుకున్నారు. తమ యొక్క దీక్ష చేపట్టిన ఇరుముడి కొబ్బరికాయలను విప్పి అయ్యప్ప స్వాములు దీక్షను సమర్పించుకుని అనంతరం నెయ్యాభిషేకం అయ్యప్పకు సమర్పించుకున్నారు. పంబా తీరం చేరుకొని ఎర్నాకులం మీదగా తిరుపతి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సీల్లా మల్లికార్జునరావు, నాగరాజు గురుస్వామి, అన్నెపు సురేష్ గురు స్వామి, ముద్దాడ గోవిందరావు స్వామి, కె.వి రమణమూర్తి స్వామి, వెంకన్న స్వామి, రేగానా సత్యనారాయణ స్వామి, ఎం.రమణ స్వామి, గొండు రమణమూర్తి స్వామి, కన్నె స్వాములు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు



**మెలియాపుట్టి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** దివ్యాంగ చిన్నారులు సాధారణ పిల్లలకు ఏమాత్రం తీసిపోరని వారిని ఆ విధంగా మనం ఆదరించాలని మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మెలియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవిత కేంద్రంలో ఘనంగా వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి దివ్యాంగ చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సౌజన్యంతో 30 మంది వికలాంగులకు అవసర మైన పుస్తకాలు ,పెన్నులు, ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వికలాంగులను ప్రేమగా చూసి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే మెలియాపుట్టి మండల గిరిజన నాయకురాలు బైరసింగి ధరణి, వికలాంగుల చిన్నారులకు బోధనకు అవసరమైన బ్లాక్ బోర్డును పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ. ఎం పద్మనాభరావు,, హెచ్ఎం మహాలక్ష్మి, చైర్మన్ బురగాన చిన్న బాబు , స్వప్న, ఝాన్సీ రాణి, శివప్రసాద్, దుక్క శంకర్ రెడ్డి, గాలి రామారావు ,గాలి రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల్లో కోటబొమ్మాళి విద్యార్థుల విజయ పరంపర




**కోటబొమ్మాళి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం లఖిదాసుపురం గ్రామంలో మంగళవారం బుధవారం జరిగిన 76వ అంతర పాఠశాలల నియోజకవర్గ స్థాయి (గ్రిగ్స్) ఆటల పోటీల్లో కోటబొమ్మాళి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయ పరంపర కనబరిచారు. జూనియర్ బాలికల కబడ్డీ విభాగంలో ప్రథమ స్థానంలోనూ, జూనియర్ బాలుర ఖో-ఖో పోటీలలో ద్వితీయ స్థానంలోనూ, సీనియర్ బాలికల ఖో-ఖో పోటీలలో ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సి.హెచ్. వాసుదేవరావు, వెంకట్రావు, గణేష్, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల ఎస్.ఎం.సి. ఛైర్మన్ బోయిన. వెంకటరమణ అభినందించారు.

## రైతన్నా మీకోసం లో దేశం నేతలు



**కొత్తూరు, డిశంబర్ 03, మేజర్‌న్యూస్:** మండలంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల దేశం నేతలు పాల్గొన్నారు. వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రల కార్యక్రమం ప్రతీ ఇంటికి చేర్చవేయాలన్న కార్యక్రమమే రైతన్న మీకోసం మని సమసవేశం లో పాల్గొన్న నేతలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయాధికారులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు గూర్చి వివరించారు. కార్యక్రమంలో ఆగతముడి మాధవరావు ,సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ, మాజీ సొసైటీ అధ్యక్షులు ఆగతముడి అరుణ్ కుమార్, సర్పంచ్ పడాల కృష్ణవేణి,చింతాడ కోటేశ్వరరావు, ముగితి కృష్ణారావు, టోంపల తిరుపతిరావు,చోడవరపు రాము, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పండ్లు రొట్టెలు పంపిణీ




**పలాస, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండల న్యాయ సహాయక సంఘం ఆధ్వర్యంలో పలాస కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ యు.మాధురి సూచనలు మేరకు బుధవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా యాచకులకు పండ్లు,రొట్టెలను కాశీబుగ్గ రైల్వే స్టేషన్ దగ్గర పంపిణీ చేశారు. దివ్యాంగులకు వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉన్నదని,అదేవిధంగా ఉచిత న్యాయ సేవలు కొరకై టోల్ ఫ్రీ నెంబర్ 15100 నెంబర్ కి కూడా ఫోన్ చేసి ఉచిత న్యాయ సేవలను,న్యాయ సలహాలను పొందవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్,సీనియర్ న్యాయవాది ఎస్. నాగేశ్వరరావు,న్యాయవాది హనుమంతు దివ్య,పారా లీగల్ వాలంటీర్లువై. తిరుపతిరావు,డి.అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల..



**నరసన్నపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో శుక్రవారం నాడు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలియజేశారు. 11KV టౌన్ -2, 11KV టౌన్ -3 ఫీడర్స్ పై క్రొత్త పోల్స్ ఏర్పాటు నిమిత్తం పాత బస్టాండ్, కాలేజీ రోడ్డు, కాంప్లెక్స్ ఏరియా, పెద్దపేట, జగన్నాథ పురం, స్టేట్ బ్యాంక్ వీధి, బొడ్డ వలస, మార్కెట్ ఏరియా, మారుతి నగర్ జంక్షన్ నుండి సత్యవరం జంక్షన్ వరకు గల ప్రాంతాల్లో మద్యాహ్నం 3 గం. నుండి 4 గం. వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున తదితర ప్రాంతాల్లో విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించగలరని గౌ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఈ.నరసింహా కుమార్, APEPDCL, టెక్కలి డివిజన్ తెలియచేసినారు.

## బ్యాడ్మింటన్ లో డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ




**నరసన్నపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో నిర్వహించబడిన జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ మేరా యువభారత్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రభుత్వ క్రీడలు, యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెందిన బి వాసవి జిల్లాస్థాయి రెండవ స్థానాన్ని సాధించి ప్రతిభ చాటిందని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత తెలియజేశారు. విద్యార్థిని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ శాంతిహెమ్, పిడి కే భోగేశ్వరరావు, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# సత చండీ యోగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** పట్టణం గాంధీనగర్ లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు సంపూర్ణ మంగళా శాసనపూర్వకత ఆధ్వర్యంలో శ్రీ శివ పంచాయతన సహిత శత చండీయాగ మహెూత్సవము లో పాల్గొన్న మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ . ఈ కార్యక్రమంలో నిర్వాహక అర్చకులు మాజీమంత్రి ఎమ్మెల్యే రామకృష్ణ ని పూర్ణకుంభం మరియు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే ని సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు గారిని సత్కరించి గౌరవించారు.

# జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల పై వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక అనకాపల్లి నియోజకవర్గ ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను ఎమ్మెల్యే కొణతాల స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ . వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

# తురకలపూడి రామాలయం నిర్మాణానికి 200 సిమెంటు బస్తాలు విరాళం



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** తురకలపూడి గ్రామంలో గ్రామ పెద్దలు దాతలు సహకారంతో రామాలయం నిర్మాణం చేపడుతున్నారు. రామాలయ నిర్మాణానికి దాతల విరివిగా సహకారం అందిస్తున్నారు.ఈ గ్రామానికి చెందిన దేవ పూజా గున్న విశాఖలో స్తిర పడ్డారు. ఇతను 10వ తరగతి వరకు తురకలపూడి హైస్కూల్లో చదువుకొని విశాఖలో కాంట్రాక్టర్ గా స్థిరపడ్డారు.తన స్వగ్రామంలో రామాలయం నిర్మాణానికి సహకరించాలని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేయడంతో తన సొంత నిధులతో 200 సిమెంట్ బస్తాలు సమకూర్చారు.భవిష్యత్తులో రామాలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని గ్రామ పెద్దలకు దేవ పూజ గున్న హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కోరుకొండ అప్పలనాయుడు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ కోరుకొండ రవి, మాజీ సర్పంచ్ గంట్ల అప్పలనాయుడు,ఉల్లింగల రాజారావు,పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు బుదిరెడ్డి భూషణం,గంట్ల నరేశ్,శేషు,మంత్రి వెంకి నాయుడు,వైదేహి సత్తిరాజు,కోరుకొండ రమణ,విరాళ దాత సోదరుడు దేవ పూజా రమణ ఉన్నారు.గ్రామం తరపున విరాళాధాత గున్నాను అభినందించారు.

# హెరిటేజ్ డైరీలో పాడి రైతు (లోను) అప్పు తీసుకుంటే ఆ పాడి రైతే మరణిస్తే (లోను)అప్పు చెల్లించవసరం లేదు



**అచ్చుతాపురం, డీసంబర్ 3, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం ఏం జగన్నాధపురం గ్రామంలో హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు లోను తీసుకోవడం జరిగింది ఆ రైతు పేరు పోలినాటి ఎర్రి నాయుడు లోను తీసుకున్న నెల తర్వాత ఆయన మరణించారు ఆ రైతు రెండు వాయిదాలు మాత్రమే చెల్లించడం జరిగింది పూర్తిగా ఆ లోనును( అప్పు) హెరిటేజ్ డైరీ పూర్తిగా ఆ లోను భరించడం జరిగింది ఆ రైతు కుటుంబానికి వెంటనే హెరిటేజ్ డైరీ (అప్పు )చెల్లించవసరం లేదని తెలివిపరిచింది హెరిటేజ్ డైరీ పాడి రైతులకు ఎప్పుడు కూడా అండగా ఉంటుందని హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు తెలిపారు ఈ కార్యక్రమంలో బి నాగేశ్వరరావు బి బాబురావు పి నూక రత్నం పి రాంబాబు కె సత్య రావు జి చిన్న రమణ జి రామకృష్ణ మొదలైన రైతులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

### : జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండల స్థాయి రైతన్న మీకోసం వర్క్ షాప్ బుధవారం కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని క్రమేపీ తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఆమె అన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం దృష్ట్యా మోతాదుకు మించి ఎరువులు,క్రిమిసంహారక మందులు వాడకం చేపట్ట వద్దు అన్నారు.గాలి,నీరు,ఆహారం కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలోని 24కి 12 మండలాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. మిగిలిన మండలాల్లో వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ఏర్పాటుకి చేపట్టే భూసేకరణకు రైతులు సహకరించాలన్నారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ... చోడవరం నియోజకవర్గాన్ని అగ్రికల్చరల్ హబ్ గా రూపొందిస్తామన్నారు. ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజ్ లు నిర్మాణం చేపడుతామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే చోడవరం నియోజకవర్గంలో 80వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. సరియైన ప్రణాళిక బద్ధంగా సాంకేతికతను సద్వినియోగం చేసుకుని సాగు చేస్తే వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకంలో ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై శ్రీనివాస్, తహసిల్దార్ ఎం లక్ష్మి,విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, సర్పంచ్ ఆది సత్తిబాబు, మండల వ్యవసాయాధికారి భాస్కరరావు, కెవికె శాస్త్రవేత్తలు నక్కా సత్తిబాబు,రాజ్ కుమార్, కిషోర్ కుమార్, సౌజన్య, వివిధ గ్రామాల కూటమి నేతలు రైతులు పాల్గొన్నారు. అనంతరం పలువురు ఆదర్శ రైతులను సత్కరించారు.

# రాజుపాలెం రైల్వే వంతెన ప్రజల ఆమోదంతోనే పూర్తవుతుంది

### - ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 3, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో గల రాజుపాలెం రైల్వే వంతెన నిర్మాణంలో ప్రజల సమస్యలను పరిష్కార దిశగా తీసుకు వెళుతున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. రైల్వే వంతెన మ్యాప్ లో మార్పులు చేర్పులు భూమి కోల్పోతున్న బాధితులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే దిశగా అడుగులు జీవీఎంసీ జోన్-7,అనకాపల్లి మండలం రాజుపాలెం రెవెన్యూ గ్రామం రైల్వే వంతెన నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు,గ్రామ ప్రజలు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కొణతాల రామకృష్ణ ని కలిసి తమ సమస్యలను విన్నవించారు. రైతులు గ్రామ ప్రజలు చెప్పిన ప్రతి విషయాన్ని విని అందరికీ న్యాయం జరిగే దిశగా ప్రయత్నం చేస్తానని చెప్పారు.రైల్వే వంతెన ఏర్పాటులో జరుగుతున్న లోపాలను సవరించడానికి అధికారులతో రామకృష్ణ ఫోన్లో మాట్లాడి రైల్వే వంతెనలో జరుగుతున్న లోపాలను సవరణ చేసినంత వరకు ప్రస్తుతం పనులను నిలుపుదల చేయమని పూర్తిగా పరిష్కారం జరిగేంతవరకు రైతులకు ప్రజలకు న్యాయబద్ధంగా ఉండేలా రైల్వే వంతులలో మార్పులు చేసినంతవరకు అధికారులు ఎటువంటి అనుమతులు ఇవ్వద్దని అధికారులకు తెలియజేశారు. రైల్వే వంతెనలో భూములు కోల్పోతున్న రైతులు యొక్క ఆస్తి పత్రాలను,రైల్వే వంతులలో జరుగుతున్న లోటుపాట్లను ప్రజలకు ఉన్న అభ్యంతరాలును సంబంధిత పత్రాల ద్వారా వివరిస్తూ వ్రాతపూర్వకంగా ప్రతి ఒక్కరు తమకు సమర్పించిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కార దిశగా తీసుకువెళ్తానని చెప్పారు. రెవిన్యూ, జీవీఎంసీ అధికారులు చేసిన తప్పుల వలన మరికొందరు తమకు న్యాయం చేయాలని రైతులు కోర్టును ఆశ్రయించారు.తమకు పూర్తిగా న్యాయం జరిగితే కోర్టులో దాఖలు చేసిన కేసు విత్ డ్రాకి సహకరించడానికి రైతులు సుముఖత వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కార దిశగా ప్రయత్నాలకు అడుగులు వేసిన అనకాపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 84 వ వార్డు ఇంచార్జ్ చేబోలు దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాజుపాలెం మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ,కసిరెడ్డి అప్పలకొండ, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# వడ్డాది లో ఘనంగా హనుమద్ వ్రతం పూజలు



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** వడ్డాది శారదా నది తీరాన కొలువై ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలోమార్గశిర మాసం శుక్లపక్షం త్రయోదశి రోజున బుధవారం హనుమద్ వ్రతం ఘనంగా నిర్వహించారు.అర్చకులు ఎం.కృష్ణ శర్మ, అజయ్ ల ఆధ్వర్యంలో సామూహికంగా హనుమద్వ్రతాలు నిర్వహించారు.ఆలయం బయట మండపం ఏర్పాటు చేసి విడతలవారీగా భక్తులచే సామూహికంగా హనుమద్ వ్రతం పూజలు జరిపారు. తమలపాకులు,చెక్కలు,సింధూరం, కొబ్బరికాయలు భక్తులు ఆంజనేయ స్వామికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. బుచ్చయ్యపేటలోని శేషాద్రి కొండ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద కూడా హనుమద్ వ్రతం పూజలు జరిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 72వ పురుషులు 11వ మహిళల అల్ ఇండియా రైల్వే వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్, వాల్తేర్ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 6 వరకు విశాఖ వాల్తేర్ రైల్వే ఇండోర్ స్టేడియంలో వైట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల ప్రారంభోత్సవాన్ని డివిజనల్ రైల్వే మేనేజర్ ప్రెసిడెంట్ లలిత్ బోహ్రా, హాజరై ప్రారంభిచారు. పురుషులకు 110 కేజీ, 110 కేజీ, 94 కేజీ, 88 కేజీ, 79 కేజీ, 71 kg, 65 కేజీ, 60 కేజీ విభాగం లో జరిగాయి. మహిళలకు 86 కేజీ, 77-86 కేజీ, 69 కేజీ, 58-63 కేజీ, 48-53 కేజీ విభాగంలో పోటీలు జరుగుతున్నాయి.విశాఖపట్నంలోని వాల్తేర్ ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం లో జరుగుతున్న ఈ పోటీల్లో 15 జోనల్ రైల్వే, ప్రొడక్షన్ యూనిట్లు, వివిధ రాష్ట్రాలు సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 82 మంది పురుషులు 80 మంది మహిళల వెయిట్‌లిఫ్టర్లు ఈ గ్రాండ్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారని డి ఆర్ ఏం తెలిపారు.అధ్యక్షురాలు, జ్యోత్స్నా బోహ్రా, ఎ డి ఆర్ ఏం (ఇన్‌ఫ్రా) ఈ శాంతారామ్, ఎ డి ఆర్ ఏం, ఆపరేషన్స్ కె. రామరావు, ఏం హరనాథ్, స్పోర్ట్స్ ఆఫీసర్ సీనియర్ డి ఆఫ్ ఏం


ద్రోణాచార్య అవార్డు గ్రహీత సునీల్ కుమార్, టోర్నమెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ టీమ్, జనరల్ సెక్రటరీ శ్రీమతి ఎన్. ఉష, వెయిట్ లిఫ్టింగ్ సెక్రటరీ సురేష్, ఇన్‌ఛార్జ్-వెయిట్‌లిఫ్టింగ్ జి వెంకట రామా తదితరులు వున్నారు.

## గ్రామీణ యువత ఉన్నతంగా రాణించాలి

### -భవిష్యత్ భారతం యువతదే

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** గ్రామీణ యువత ఉన్నంగా రాణించాలని ఏయూ సిడిసి డీన్ ఆచార్య టి. వెంకట కృష్ణ అన్నారు. బుధవారం పార్వతీపురం జిల్లా శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గ్రామీణ అనుసంధానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన యువత ఉన్నత విద్య దిశగా అడుగువేయాలని సూచించారు. కుటుంబ పరంగా అనేక సవాళ్లు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ ఉన్నత విద్య కలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యశిస్తే అపార అవకాశాలు మీ సొంతం అవుతాయన్నారు. చదువుకోవాలనే తపన యువత కలిగి ఉండాలి. దేశాన్ని అభివృద్ధిచేసే సామర్థ్యం యువతకు ఉందన్నారు. ప్రతీ పౌరుడు ఉన్నతంగా చదివితే తన జ్ఞానం, మేధస్సుతో దేశ అభ్యున్నతికి పాటు పడటం సాధ్యపడుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలను, విద్యార్థులను అనుసంధానం చేయాలనే ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమానికి ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ ప్రారంభించిన విషయం తెలిసిందేనని చెప్పారు. భవిష్యత్ తరానికి ప్రేరణ కలిగించే విధంగా పాఠశాల, కళాశాల స్థాయి యువతకు నిపుణులైన ఆచార్యులతో ప్రత్యేక ప్రసంగాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉన్నత ఆలోచనలు రేకెత్తిస్తూ, సమున్నత లక్ష్యాలను స్థిరపరచుకునే విధంగా వారిని నడిపించడం జరుగుతోందన్నారు. నేడు పాఠశాలలో ఉన్న విద్యార్థులు ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతూ నాణ్యమైన విద్యను పొందాలన్నారు. ఉన్నత విద్య, పరిశోధన రంగాలలో ఆసక్తిని పెంచుకుని, భవిష్యత్తులో ఈ రంగాలలో చురుకుగా పాల్గొనాలన్నారు. విశ్వవిద్యాలయంలో ఉన్న కోర్సులు, వసతులు, హాస్టల్స్, గ్రంథాలయం, ఇతర మౌళిక వసతులను వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపవరింగ్ రూరల్ మైండ్స్ త్రూ నాలెడ్జ్ అండ్ ఆపర్చునిటీస్ అనే అంశంపై ఏయూ అవుట్ రీచ్ విభాగం డీన్ ఆచార్య డి. లలిత భాస్కరి, బయోటెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య పి. రాధిక తదితరులు ప్రసంగించారు. ఆచార్య డి. లలిత భాస్కరి సైబర్ నేరాలు- బద్ధత చర్యలు అనే అంశంపైన, ఆచార్య పి. రాధిక ప్రతీరోజు జీవితంలో ఔషధ మక్కల ప్రాముఖ్యత అనే అంశాలపై ప్రసంగించారు. ఉన్నత విద్యను అభ్యశించడం ద్వారా లభించే అపార అవకాశాలు, ఉన్నత విద్యలో ఉన్న కోర్సులు తదితర అంశాలపై వీరు విపులంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల సందేహాలకు ఆచార్యులు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రైతును రాజు చేసేలా కూటమి ప్రభుత్వ ప్రణాళిక

### మూడు మండలాల విలీనానికి సూత్రప్రాయ అంగీకారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**ఆనందపురం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** సంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికను జోడించడం ద్వారా రైతులు మూడు రెట్ల ఆదాయాన్ని ఆర్జించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బోని గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన "రైతన్న మీ కోసం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాణిజ్యపరంగా డిమాండ్ ఉన్న పంటల ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నారని చెప్పారు. చక్కని ఆరోగ్యాన్ని అందించే మిల్లెట్ వంటలు తనకు ఎంతగానో నచ్చాయన్నారు. ఆర్థికంగా అండగా నిలవడానికి 47 లక్షల రైతుల ఖాతాల్లోకి రెండు విడతల్లో రూ.14 వేల చొప్పున మొత్తం రూ. 6,300 కోట్లు జమ చేశామని.. భీమిలి నియోజకవర్గంలో 15 వేల మందికి రూ.11 కోట్లు అందించడం జరిగిందని వివరించారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హతల గుర్తింపులో రాజకీయాలకు తావు లేదన్నారు. పంటలతో పాటు పువ్వులు వంటివి నిల్వ చేసుకోవడానికి రైతులు సొసైటీగా ఏర్పడితే, కోల్డ్ స్టోరేజ్ ల నిర్మాణం ద్వారా వారికి సహకరించడానికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయని తెలియజేశారు. ఇనాం భూముల్లో తరాలుగా వ్యవసాయ చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు తొందర్లోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలు సమర్థంగా అమలు చేశామని.. మరోవైపు అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్, మున్సిపల్ మంత్రి నారాయణ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారని ప్రకటించారు. రైతుకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చిత్రపటానికి గంటా సహా కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. వ్యవసాయ శాఖ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, వ్యవసాయ శాఖ ఏడీ చంద్రశేఖర్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, బి.ఆర్.బి.నాయుడు, కోరాడ రమణ, ఎస్. సత్య వరప్రసాద్, పాండ్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, కురుమిన లీలావతి, గండ్రెడ్డి స్వామినాయుడు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, కొప్పల రమేష్, ఎం.శివాజీ, రామరాజు, మామిడి దుర్గారావు, కె.అచ్యుతరావు, మజ్జి నందీష్, మొకర అప్పలనాయుడు, చందవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాలపై అవగాహన ఉండాలి




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు సామాజిక కార్యక్రమాలపై అవగాహన ఉండాలని రుషికొండ ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు పుణ్యవతి అన్నారు. గాయత్రి విద్యాపరిషత్, డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రుషికొండ గ్రామంలో సామాజిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఎన్ఎస్ఎస్ శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ చదువుతో పాటు సామాజిక కార్యక్రమాలు లో పాల్గొనడం వలన విద్యార్థులకు సేవామార్గం అవలంబించవచ్చున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎస్. బోస్ మాట్లాడుతూ ఎన్ఎన్ఎన ప్రత్యేక శిభిరం రుషికొండలో వారం రోజులు పాటునిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని సేవాభావంతో పనిచేయాలని సూచించారు. డైరెక్టర్ ఆచార్య పి.వి. వినయ్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి. సంతోష్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ "జీ. లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటిలో మౌగ్లి సినిమా టీమ్ సందడి



**ఆనందపురం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని శొంఠ్యాం వద్దగల ఎన్ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మౌగ్లి సినిమా ప్రమోషన్ భాగంగా చిత్ర బృందం కళాశాలను సందర్శించడంతో క్యాంపస్ ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు, అధ్యాపకులు సినిమా టీమ్‌కు ఘన స్వాగతం పలికారు.సినిమా హీరో రోషన్ కనకాళ, హీరోయిన్ సాక్షి సాగర్ మ్హాదోల్కర్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ సినిమా కథాంశం, పాత్రలపై చేసిన కసరత్తులు, షూటింగ్‌లో ఎదురైన అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమా సందేశం, పాత్రల యొక్క అంతరార్థం గురించి వారు ప్రత్యేకంగా వివరించారు.సినిమాలో కీలక పాత్ర పోషించిన హర్ష తన వినోదాత్మక శైలిలో షూటింగ్ జ్ఞాపకాలను పంచుకొని విద్యార్థుల్లో నవ్వులు పూయించారు. ఆయన చెప్పిన సంఘటనలు కార్యక్రమానికి మరింత రసవత్తర వాతావరణాన్ని తీసుకొచ్చాయి.కార్యక్రమానికి కళాశాల చైర్మన్‌నడింపల్లి సత్యనారాయణ రాజు, సెక్రటేర్‌డా. ఎన్. ప్రసాద రాజుప్రిన్సిపాల్ డా. ఎస్. శంభు ప్రసాద్,సీఎంవో డా. పి.ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని ఏళ్ల నిరీక్షణకు తెర...

## ఎట్టకేలకు రోడ్డుకు శంకుస్థాపన



**ఆనందపురం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో ఆనందపురం మండలంలో వేములవలస స్మశాన వాటిక రోడ్డు నుండి బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దొంతల వారి కల్లాల వరకు సుమారు 1.5 కిలోమీటర్ రోడ్డు పనులకు స్థానిక జడ్పిటిసి కోరాడ వెంకటరావు చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఉదయం ప్రారంభించారు. ప్రస్తుతం బంటుపల్లి కల్లాలకు వెళు _న్న మార్గం తరచు ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులకు పడుతున్న నేపథ్యంలో భవిష్యత్తు తరాల ఉపయోగం దృష్ట్యా ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం జనరల్ ఫండ్స్, నుంచి నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి కోరాడ వెంకటరావు, స్థానిక సర్పంచ్ కోన శ్రీనివాసరావు, ఎంపీటీసీ కోరాడ అచ్యుత రాంబాబు, పిఏసిఎస్ ఛైర్మన్ రౌతు నాగరాజు, మాజీ సర్పంచ్ బంటుపల్లి నాగరాజు, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ బంటుపల్లి గోవిందరావు, బంటుపల్లి శ్రీనివాసరావు, మీసాల శంకర్రావు , బంటుపల్లి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవిన్యూ సహాయకుల నిరసన



**పాడేరు, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** గ్రామ రెవెన్యూసహాయకులు (వి ఆర్ ఎ) ల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ల వద్ద రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం తేదీ 5.12.2025 అనగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ ఆఫీస్ ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నామని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని కొండబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి పూర్ణ చంద్రశేఖర్ సిఐటియు రిజిస్ట్రేషన్ నెంబర్ 59/ 86 జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా సహాయ కార్యదర్శి సి.ఐ.టి.యు ఎల్ సుందర్రావు వారి అధ్యక్షతన వి.ఆర్.ఎ ల సమస్యల సాధనకైసాధనకై అల్లూరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నామని జిల్లా వి.ఆర్ ఏ లకు పిలుపునిచ్చింది కనుక ఈ కార్యక్రమానికి జిల్లాల్లో ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకులంతా పాల్గొంటారని పేర్కొన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల డిమాండ్లు....

1. గ్రామ రెవెన్యూ సహాయకులకు ప్రభుత్వం తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని.2. అర్హులందరికీ పదోన్నతులు కల్పించాలని 3. నామిని లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగం ఇవ్వాలని పైన తెలిపిన తదితర అంశాలపై వారు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.

# నూతన విద్యార్థుల వేడుకలు




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటియోరాలజీ, ఓషనోగ్రఫీ విద్యార్థులు డిపార్ట్‌మెంట్ సెమినార్ హాల్‌లో ఫ్రెషర్స్ డే జరిగింది. బుధవారం ఈ కార్యక్రమానికి ఎ యూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.వి.ఆర్.రాజు, ముఖ్య అతిథిగా పాలుగొన్నారు. ఈ సందర్భంగా విభాగం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. వాతావరణ శాస్త్రం భౌతిక సముద్ర శాస్త్ర రంగంలో మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఈ విభాగం భారతదేశానికే కాకుండా ప్రపంచానికి కూడా అనేక కీర్తిప్రతిష్టలను తెచ్చిపెట్టింది.ఆయన తన ప్రేరణాత్మక ప్రసంగం ద్వారా విద్యార్థులకు సూచనలు చేసారు. మనం చూసే విధానం చాలా ముఖ్యంని, డిపార్ట్‌మెంట్‌లోని గొప్ప సిబ్బంది సహకారాన్ని అర్థం చేసుకున్నారు ఒక విద్యార్థిగా మీరు ఎవరినైనా రోల్ మోడల్‌గా ఎంచుకోవాలి.ప్రొఫెసర్ రాజు తన విద్యార్థి జీవితంలోని అనుభవాలను, విద్యార్థిగా ఎదుర్కొన్న ఇబ్బందులను పంచుకున్నారు. ఇటీవలే ఐ సి ఏం ఆర్ తనకు మానసిక ఆరోగ్యంపై పరిశోధన చేయడానికి దాదాపు కోట్ల రూపాయలు ఖర్చయ్యే ఒక ప్రధాన పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేసిందని ఆయన సంతోషంగా ప్రకటించారు.విద్యార్థులను ప్రేరేపించడానికి, మన దేశ గొప్ప వ్యక్తులైన డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ కలాం గురించి హైలైట్ చేసారు మీ చదువులో ఏదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు వారిని గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రసంగం నీరు వాయు కాలుష్య కారకాలు పర్యావరణంపై మానవులపై వాటి ప్రభావాల గురించి కూడా చర్చించబడింది. విద్యార్థి సమాజానికి ఈ క్రింది ముఖ్యమైన అంశాలను పంచుకున్నారు.జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఒక రోజులో మీ చదువులకు విలువైన 8 గంటల సమయాన్ని కేటాయించడానికి విభాగంలో ఎక్కువ సమయం గడపండి. స్వల్ప దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోండి, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంచుకోండి. కమ్యూనికేషన్ నైపుణ్యం నేర్చుకోవడంలో ఒక భాగం, కాబట్టి ఎల్లప్పుడూ అభ్యాసాన్ని కొనసాగించండి. జీవితంలో చాలా మంచి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మరియు అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోండి. అప్పుడు మీరు ఖచ్చితంగా మీ సంబంధిత రంగంలో చాలా మంచి శాస్త్రవేత్త పదవులను పొందుతారు. దేశం నైపుణ్యం కలిగిన వ్యక్తుల కోసం ఎదురు చూస్తోంది, కాబట్టి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి దృష్టి పెట్టండి.విభాగానికి క్రమం తప్పకుండా వెళ్లండి విశ్వవిద్యాలయ గ్రంథాలయాన్ని తరచుగా సందర్శించండి. సెల్ ఫోన్‌లో ఎక్కువ సమయం గడపడం మరియు పెద్ద ఎత్తున చాట్‌జిప్ట్ వాడకాన్ని నివారించండి మరియు మీ స్వంత సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి ప్రయత్నించండి.తన ప్రసంగాన్ని "డిపార్ట్‌మెంట్ కార్యకలాపాలపై దృష్టి పెట్టండి మరియు అందరితో మంచి సంబంధాలను కొనసాగించండని తెలిపారు. మరో అతిథిగా రాజమండ్రి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, ప్రొఫెసర్ ఎం.జగన్నాధరావు, ప్రొఫెసర్ సి.వి. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి నాయుడు అధ్యక్షత వహించారు.పి జి బి ఒ ఎస్ చైర్పర్సన్ ప్రొఫెసర్ సునీత కూడా పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్యం,అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి తో పాటు ఆరోగ్యం, ఆహ్లాదం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన 8వ జోన్ 96 వ వార్డు పరిధిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్కులో మౌలిక వసతులు కల్పించేందుకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం అభివృద్ధితో పాటు ఆరోగ్యం, ఆహ్లాదం అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం పరిధిలో 96వ వార్డులో ప్రజల ఆరోగ్యం కొరకు సుమారు రూ . 155 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అలాగే సుమారు రూ . 198 లక్షల వ్యయంతో బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్క్ లోని మౌలిక వసతుల కల్పనకు పెందుర్తి శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామని తెలిపారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి పరిధిలోని 96 వార్డులో సుమారు 3 కోట్ల 53 లక్షల రూపాయల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్కులో అన్ని వసతులు కల్పనకు శంకుస్థాపన చేశామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సేనాపతి వసంత, బల్ల శ్రీనివాసరావు తో పాటు జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ప్రవీణ్, సహాయక ఇంజనీరు శివకుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ జగదీశ్వరరావు

## స్క్రబ్ టైఫస్ పై అవగాహన కల్పించిన పి.జగదీశ్వర రావు



**మధురవాడ: డిసెంబర్ 03: మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు బుధవారం పలు ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మారికవలస పట్టణ ఆరోగ్య కేంద్రం, మధురవాడ పీహెచ్‌సీలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. ఈసందర్భంగా ఆయన ఆయా కేంద్రాల్లో జరుగుతున్న ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏబీహెచ్ఏ ఐడీ రిజిస్ట్రేషన్ల పురోగతిని ఏ.ఎన్.ఎం. సేవల నాణ్యతను డీఎంహెచ్ఓ పరిశీలించారు. ఫార్మసీని తనిఖీ చేసి నిల్వ ఉన్న మందుల ఎక్స్పైరీ తేదీలను స్వయంగా గమనించారు. మందుల స్టోర్స్ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీలకు అందించే సేవలు, ఎన్.సి.డి. 4.ఓ స్క్రీనింగ్ సేవలు సాధ్యమైనంత వరకు అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ.హెచ్.ఆర్ ఐ.హెచ్.ఐ.పి, ఆర్.సి.హెచ్. వంటి ఆరోగ్య రికార్డుల నమోదు ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. వైద్య కేంద్రాలలో సమర్థవంతమైన సేవలు అందించడానికి సమయపాలన చాలా ముఖ్యమని సిబ్బంది అందరూ విధిగా ఎఫ్.ఆర్.ఎస్. హాజరు వేయాలని విధుల్లో కచ్చితమైన సమయాన్ని పాటించాలని ఆదేశించారు. "స్క్రబ్ టైఫస్" వ్యాధి గురించి సిబ్బందికి రోగులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి ప్రాణాంతకం కాదని, దీని గురించి ప్రజలు ఎటువంటి భయాందోళనలు చెందనవసరం లేదని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రజలకు ఎవరికైనా నల్లటి కురుపు, లింఫ్ నోడ్స్ వాపు, మరియు జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి, వైద్యుడిని సంప్రదించి తగు చికిత్స తీసుకోకునే విధంగా సూచించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతే రాజు అని నిరూపించిన ఘనుడు బాబే.. మండల అధ్యక్షులు ఆనంద్



**దుంబ్రిగుడ, డిసెంబర్ 03, మేజర్‌న్యూస్:** రైతే రాజని నిరూపించిన ఘనుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ అన్నారు. మండలంలోని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ కార్యక్రమానికి బుధవారం ఉదయం 11:30 నిమిషాల నుండి ప్రారంభమైన కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు నిర్వహించిన రైతన్న నీకోసం కార్యక్రమాన్ని శ్రద్ధగా విన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ కని విని ఎరగని రీతిలో ఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా కూటమి ప్రభుత్వం ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న గెన్ను, మాజీ ఎంపీపీ ధన్నే, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, మాజీ పీఎస్ఎస్ చైర్మన్ భాస్కరరావు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు



**అరకులోయ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన రవ్వలగుడ,ఆర్.దుంబ్రిగుడ గిరిజన గ్రామాల్లో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ప్రత్యేక సేవా శిబిరాలు కొనసాగుతున్నాయి.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్1,అండ్2 ఆధ్వర్యంలో దత్తత గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక సేవా శిబిరాలను నిర్వహిస్తున్నారు.ఈనెల రెండో తేదీ మంగళవారం ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాలు రెండో రోజు కూడా కొనసాగాయి. ప్రత్యేక సేవా శిబిరాల్లో భాగంగా రెండో రోజు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగావిశాఖపట్నం మైభారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖ మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వర రావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మైభారత్ రిజిస్ట్రేషన్,మై భారత్ కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు,దేశానికి యువత వెన్నుముకగా ఉంటూ దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం గిరిజన గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరుగుతూ మై భారత్ రిజిస్ట్రేషన్ చేశారు. అంతకు ముందు విశాఖపట్నం మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వర రావుకు సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పి.నాగబాబు,వై. విజయలక్ష్మి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## లగిసిపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం




**పాడేరు, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు ఆంధ్ర యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు మూడవ తేదీ బుధవారం నుండి 9వ తేదీ వరకు వారం రోజులు పాటు లగిసిపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని పాడేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ప్రతి ఒక్క వాలంటీర్ ఈ వారం రోజులు దత్తత గ్రామాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మంగా తీసుకున్న అభివృద్ధి పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ లగిసిపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 వాలంటీర్లు అందరూ వారం రోజులు వివిధ కార్య క్రమాలు నిర్వహిస్తామని.... సోషల్ ఎకనామిక్ సర్వే, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం అరికట్టడం, గంజాయి నివారణ, సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన, మెడికల్ క్యాంపు, స్వచ్ఛభారత్ క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం, మొక్కలు నాటడం పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమాలు చేపట్టడం, సీజనల్ పంటలపై అవగాహన కల్పించడం, మొదలుకు కార్యక్రమాలు దత్తత గ్రామంలో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. ఎస్ రసూల్, అక్వేసి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి రమేష్ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రమేష్ బాబు డాక్టర్ పి జానకిరామ్ డాక్టర్ డి సునీతా దేవి, ఏం రాధా కుమారి యు వారిజ 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ పై అవగాహన ర్యాలీ



**అరకులోయ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో సోలార్ రూఫ్ టాప్ పై విద్యుత్ శాఖాధికారులు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవాలని కోరుతూ ర్యాలీ చేపట్టారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ప్రారంభమైన అవగాహన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా స్థానిక నాలుగు రోడ్ల కూడలి వరకు కొనసాగింది. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో విద్యుత్ ఆదా చేసుకోవచ్చని,అదేవిధంగా కరెంట్ బిల్లులు అతి తక్కువగా వస్తుందని,ఈ సౌలభ్యం వల్ల వినియోగదారులకు ఇబ్బందులు తొలగిపోతాయంటూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎద్యుకేటివ్ ఇంజనీరు జి.శ్రీనివాసరావు, ఏఈ ముఖేష్, వివిధ కేటగిరీలకు చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆనంద్, లక్ష్మయ్య,రమణ,దాసు,బుద్ధు, నిరంజన్,రాము, సత్యనారాయణ,సోమరాజు, చిన్నరావు,కృష్ణ,గోపి, దుర్యోధన,మంగరాజు,అశోక్, అనిల్,నాగార్జున,ప్రశాంత్, సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సేంద్రియ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి

**–జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**పాడేరు, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ప్రజలు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో జీవించాలంటే రైతులు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలను, మిల్లెట్లను వినియోగించాలని,అలాగే రైతులు అధిక లాభాలు ఆర్జించాలంటే సేంద్రియ వ్యవసాయం తప్పనిసరిని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. బుధవారం ఉదయం గుత్తులపూర్ గ్రామంలో జరిగిన "రైతన్న మీకోసం" ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు నవంబర్ 24 వ తేది నుండి 29 వ తేది వరకు గ్రామంలోని గడప గడపకు వెళ్లిన వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ మార్కెటింగ్, మత్స్యశాఖ, రెవేన్యూ, ఎన్ ఆర్ జి ఎస్, సంబంధిత శాఖల సమన్వయంతో రైతుల సమస్యలపై ( రైతన్న మీకోసం ద్వారా ) పలు అంశాలపై ,సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఉద్యానవన ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి ఐదు సూత్రాల కార్యక్రమంపై రైతులకు వివరించమన్నారు. నీటి భద్రత, బిందు సేద్యం, స్ప్రికింగ్స్ పద్ధతి ద్వారా వ్యవసాయం సులభత్రం చేసుకోవాలన్నారు. ఘణ జీవామృతము, ధ్రువ జీవ అమృతము, వినియోగించడం, సేంద్రియ వ్యవసాయం వల్ల భూసారన్ని పెంచుకొని అధికా దిగుబడులు నిచ్చే వంగరాలు వినియోగించుకొని అధిక లాభం పొందాలన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా పండే పంటలు వాడటం వల్ల ప్రజలు ఆరోగ్యము,జీవన జీవన పరిణామనం పెరుగుతుందని అన్నారు. పశుగ్రాసం,పూల , పండ్ల తోటలలో సేంద్రియ ఎరువులు వినియోగించి, సూక్ష్మ తుంపర సేద్యం, సాంకేతికపరంగా డ్రోన్ లను వినియోగం ద్వారా నీటిని పొదుపు చేసి అధిక దిగుబడులు పొందాలని అన్నారు. పాడి పరిశ్రమల ఉత్పత్తి, పశువులకు సోకే వ్యాధి నిరోధకా టీకాలు వంటి సమస్యలపై పాడి రైతులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిఎం కిసాన్ పథకంద్వారా రైతులను బలోపేతం చేయడానికి రైతులకు సంవత్సరానికి 20 వేల చొప్పున మూడు దఫాలుగా వ్యవసాయ ఉత్పత్తులు, వ్యవసాయ పెట్టుబడులు మరియు పనిముట్లు వినియోగం కొరకు ప్రభుత్వము నుండి మద్దతు మద్దతుగా రుణము మంజూరు చేస్తుందన్నారు. గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటుచేసి గ్రామసభల ద్వారా రైతులకు కావలసిన తీర్మానాలను చేసి, రైతులకు అవసరమైన పంట రుణాలు, పంటలు పండించుకునేందుకు వీలుగా చెక్ డాములు ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులకు ప్రతిపాదనలను పంపి, తద్వారా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.నీటి నీటి కాలువలు పూడికతీతల ద్వారా నీటిని వినియోగించుకొని పంటలు పండించుకునేందుకు వీలుగా రూపకల్పన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గబ్బంగి సర్పంచ్, గుత్తుల పూర్ సర్పంచ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ బి ఎస్ నందు, డిపిఎం భాస్కరరావు,జిల్లా పట్టు పరిశ్రమ అధికారి అప్పారావు, వి హెచ్ ఓ జానకి రావు, ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు



# హరిశ్చంద్రపురంలో రైతన్న.. మీకోసం



**కోటబొమ్మాళి, డిసెంబరు 3, మేజర్‌న్యూస్:** మండలంలోని హరిశ్చంద్ర పురం సచివాలయంలో "రైతన్న మీకోసం" వర్క్ షాప్ ను బుధవారం టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కే. జగన్ మోహన్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన సందేశాన్ని టెలివిజన్లో ప్రదర్శించారు. దీనిలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయడం, వ్యవసాయంలో యంత్ర పరికరాలు ఉపయోగించడం, పండించిన పంటలకు విలువ జత చేయడం, ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చడం గూర్చి రైతులకు వివరించారు. అలాగే వచ్చు మూడు సీజన్లకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను తయారు చేశారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని అన్నారు. అన్ని రకాల పంటలకు అవసరమైన సూచనలు సలహాలు రైతులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త కే. మధు కుమార్, మండల వ్యవసాయ అధికారి సువ్వారి గోవిందరావు, ఎం.పీ.ఈ.వోలు టీ. లావణ్య, యు. కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# పంటలపై రైతులకు అవగాహన



**రణస్థలం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ లో బుధవారం రైతన్న మీకోసం గ్రామసభ నిర్వహించిన మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విజయకుమార్ మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపన్యాసం చూపించి వాటి గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రతి రైతన్నకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, మంచి ఉత్పత్తులు ఎలా పండించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకట రమణ , సెక్రటరీ మురళీమోహన్, అగ్రికల్చరల్ అసిస్టెంట్ పూర్ణిమ , వి ఆర్ ఓ , వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, రైతన్నలు, స్థానిక పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో జర్నలిస్ట్ సుంకర రాజా మృతి

### - రామా టాకీస్ రోడ్డు - సత్యం జంక్షన్ మార్గంలో ప్రమాదం



**విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మరో పాత్రికేయుడిని విశాఖ మహానగరి కోల్పోయింది. పబ్లిక్ స్పీచ్ ఎడిటర్ సుంకర రాజా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఉదయం నేవీ ప్రెస్ మీట్ కు వెళ్లి ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో రాజాను మృత్యువు కబళించింది. రామాటాకీస్ జంక్షన్ నుంచి సత్యం జంక్షన్ రోడ్డు మార్గంలో అంబేద్కర్ భవన్ సమీపాన సుంకరి రాజా నివాసం ఉంది. ఈ క్రమంలోనే ఇంటికికి వెళ్లేందుకు రోడ్డు దాతుతుండగా రాజాను కారు ఢీ కొట్టడంతో.. తలకు తీవ్ర గాయమై ప్రాణాలు కోల్పోయారు. మరో కథనం ప్రకారం మహా న్యూస్ కెమెరా మాన్ శివ తో కలిసి బైక్ పై ప్రయాణిస్తుండగా.. అంబేద్కర్ భవన్ ఎదురుగా ఉన్న రోడ్డు లో డివైడర్ కటింగ్ వద్ద యూ టర్న్ తీసుకుంటున్న సమయంలో ఎదురుగా వచ్చిన కారు ఢీ కొనడంతో బైక్ వెనుక కూర్చున్న రాజా తలకు బలమైన గాయమైంది. బైక్ నడుపుతున్న శివ గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజా భౌతిక కాయం ప్రస్తుతం కేజీ హెచ్ మార్చురి లో ఉంది. గురువారం ఆయన నివాసం వద్దకు భౌతిక కాయాన్ని తీసుకు వస్తారు. ప్రమాద విషయం తెలుసుకున్న పాత్రికేయులు దిగ్భ్రాంతికి గురయ్యారు. పబ్లిక్ స్పీచ్ పేపర్‌తో పాటు పబ్లిక్ స్పీచ్ డిజిటల్ ఛానల్ నిర్వహిస్తున్నారు. గతంలో రాజ్ న్యూస్ కంట్రిబ్యూటర్‌గా సేవలందించారు. ఇదిలా ఉండగా మంగళవారం .. సీనియర్ పాత్రకేయుడు మురళీ కృష్ణ గుండె పోటుతో మరణించి 24 గంటలు గడవక ముందే సుంకర రాజా మృత్యు ఒడి కి చేరడాన్ని విశాఖ పాత్రికేయులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# మహాత్మా జ్యోతిరావ్ పూలే స్కూల్ ఆకస్మిక సందర్శన



**కోటబొమ్మాళి, డిసెంబరు 3, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి ప్రధాన కేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిరావ్ పూలే స్కూల్ ను బుధవారం ఇంచార్జ్ ఎంపీడీవో కె. నారాయణరావు, ఎంఈఓ 2 డి. గోవిందరావు ఆకస్మికంగా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు పెట్టే మెనూ పరిశీలించారు. పాఠశాలలో పారిశుధ్యం పనులను పరిశీలించారు. అలాగే ప్రస్తుతం పలు వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా కాచి వడబోసిన నీటిని విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. వారితోపాటు ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి ఉన్నారు.

# దివ్యాంగ సమాజం నకు లయన్.డా.మిశ్రో చేస్తున్న సేవలు ప్రశంసనీయం

### : ఎం.ఇ.ఓ.కె.చంద్రమౌళి



**ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట మండల కేంద్రము లో గల భవిత కేంద్రం(దివ్యాంగుల) నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాంగ సమాజం నకు అనేక సేవా కార్యక్రమాలు ను నిర్వహిస్తున్న లయన్.డా.ఎం.కె.మిశ్రో ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె.చంద్రమౌళి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు ను భవిత కేంద్రం నకు పంపించాలనిబీదివ్యాంగ పిల్లలు ను చులకన గా చూడరాదు అని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరు అభివృద్ధి కొరకు చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు.అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీ నర్సు పేట నందు కూడా ప్రపంచ దివ్యాంగ దినోత్సవంబీభారత ప్రథమ రాష్ట్రపతి డా.బాబు రాజేంద్ర ప్రసాద్‌బీ స్వాతంత్ర్య సమర యోధుడు ఖుధీరాం బోస్ ల జయంతి మరియు భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ వర్ధంతి కార్యక్రమాలు ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ కె.చంద్రమోళి,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు,సక్షం జిల్లా కన్వీనర్ దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి సామాజిక వేత్త లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్.డా.ఎం.కె.మిశ్రో మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, రోటరీ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రమణబీఐ.ఆర్.టి. లు సురేస్, శ్రావణి సంధ్యబీసిఆర్పి లు అచ్యుతరావు, శ్రీధర్,ఎం.ఆర్.సి.సిబ్బంది ఉపేంద్ర, రమాదేవిబీసంతోషి, రమణ ఉపాధ్యాయులు ఎన్.రామారావు,టి.ఉపేంద్ర, ఎ.రాధిక & తల్లిదండ్రులు, విద్యార్థి -విద్యార్థినీలు పాల్గొన్నారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటలు పోటీల యందు గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులు కు భవిత కేంద్రం వారు బహుమతులు ప్రదానం చేశారు.తదుపరి విద్యార్థి -విద్యార్థినీలు కు చాక్లెట్ బిస్కెట్ లను పంచినారు.ఈ సందర్భంగా వక్తలు భవిత కేంద్రం పనితీరు ను ప్రశంసించారు.ఈ సందర్భంగా. లయన్స్ క్లబ్ మెంటార్ ఎన్.మోహన్,క్లబ్ ప్రెసిడెంట్ పి.సింధూర, బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ డా.దామోదర్, కో కన్వీనర్ డా. స్వర్ణకుమారీ, గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ఫౌండర్ ఆర్. జగదీష్ లు కూడా దివ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు

# విభిన్న ప్రతిభావంతులకు న్యాయ విజ్ఞాన సదస్సు



**కోటబొమ్మాళి, డిసెంబరు 3, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని కోటబొమ్మాళి ఫుల్ ఎడిషనల్ ఛార్జ్ న్యాయమూర్తి ఎం. రోషిణి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి 2 డి. గోవిందరావు స్థానిక భవితా కేంద్రంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు వున్న చట్టాలను వారికి తెలియజేసారు. దివ్యాంగులనుద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసానికి, దృఢ సంకల్పానికి ఏ వైకల్యమూ అడ్డు కాదని పట్టుదలతో సవాళ్ళను వీరు అధిగమిస్తారని అన్నారు. అనంతరం పలు పోటీలలో గెలుపొందిన దివ్యాంగ పిల్లలకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బి.వెంకట రమణ, మోడల్ ప్రైమరీ స్కూల్, ప్రధానో పాధ్యాయులు వెంకటరమణ, సహిత ఉపాధ్యాయులు ఎ. దేవమణి, శరత్ చంద్రిక, దివ్యాంగుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

# ఏఐసిసి ఓబిసి విభాగపు జాతీయ కోఆర్డినేటర్‌గా : డా.జీవితేశ్వరరావు

### అభినందనలు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి సీతమ్మ



**పలాస, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) ఓబీసీ విభాగపు జాతీయ కోఆర్డినేటర్ గా కాశీబుగ్గకు చెందిన ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ దువ్వాడ.జీవితేశ్వర రావును పార్టీ అధిష్టానం నియమించింది.ఈ మేరకు మంగళవారం ఓబీసీ చైర్మన్ అనిల్ జైహింద్, పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎంపీ కేసి వేణుగోపాల్ నుండి ఉత్తర్వులను అందుకున్నారు.ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సిఫార్సుల మేరకు నియామకం జరిగిందని ఉత్తర్వులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జీవితేశ్వర రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం అధిష్టానం కల్పిస్తారనడానికి తన నియామకమే ఉదాహరణ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేయడం తన అదృష్టమని, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం భారతదేశ పౌరుషత్వం కలిగి ఉన్నట్లేనని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే ముడిపడి ఉందని అన్నారు.భారతదేశ లౌకికతత్వానికి,భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉన్న ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ పార్టీ పాలన ఈ దేశానికి అత్యవసరమని అన్నారు. వెనుకకు నెట్టబడిన శ్రీకాకుళం జిల్లా కు చెందిన తనను గుర్తించి జాతీయ స్థాయిలో సముచిత స్థానం కల్పించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా జీవితేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.ఏఐసీసీ ఓబీసీ విభాగపు జాతీయ కోఆర్డినేటర్ గా డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు నియామకం పట్ల, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్ బుధవారం జీవితేశ్వరరావు స్వగృహంలో పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.